సహజీవన భావనల పావురాయి

# గీటురాయి

వారపత్రిక 28-6-2024 15/-



## చిచ్చుపెడుతున్న మతతత్వం






# గీటురాయి
వారపత్రిక

**GEETURAI WEEKLY**



Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Email : geeturaiweekly@gmail.com
Website: www.tiptrust.in; geeturai.in



సంపుటి: 46 సంచిక: 26 హైదరాబాద్
శుక్రవారం 28 జూన్ 2024 రూ.15-00
21 జిల్ హజ్జ్ 1445 హిజ్రీ


**తొలిగీటు**

కేవలం అల్లాహ్ కారుణ్యం,
ఆయన కనికరం తప్ప మీలో
ఎవరి ఆచరణా మిమ్మల్ని
స్వర్గానికి తీసుకుపోజాలదు.
నరకం నుండీ కాపాడజాలదు.

– మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)


**సంపాదకులు**
**ఎస్.ఎమ్. మలిక్**

**అసోసియేట్ ఎడిటర్**
**అబ్దుల్ వాహెద్**


**ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి**
**ముహమ్మద్ ముజాహిద్**

**సబ్ ఎడిటర్**
**యాఖూబ్ షరీఫ్**

గ్రాఫిక్స్
**ఎల్. లక్ష్మీనారాయణ**
**ముహమ్మద్ రఫీఖ్**

సర్క్యులేషన్ మేనేజర్
**అబ్దుల్ జలీల్, 9704317015**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail: geeturaiweekly@gmail.com**

20

**తల్లిదండ్రుల సత్ప్రవర్తనే పిల్లలకు మార్గదర్శకం**

## లోపల...


| | |
|---|---|
| నీటు స్కాము ...... | 04 |
| చిచ్చుపెడుతున్న మతతత్వం ...... | 05 |
| క్రీడాధన శ్రేష్ఠుడు - 35 ...... | 10 |
| చరితార్థులు-2 : నవాబ్ సి అబ్దుల్ హకీం ...... | 11 |
| ఆరోగ్యమే మహాభాగ్యం ...... | 12 |
| జలం జగతికి మూలం ...... | 15 |
| చరిత్రను తుడిచేయగలరా? ...... | 16 |
| వెలుగుబాట (తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ అనువాదం) ...... | 18 |
| అడుగుజాడలు ...... | 19 |
| గృహహింస మానవత్వానికి మచ్చ ...... | 22 |
| ఎందుకీ వివక్ష? ...... | 26 |
| కవిత్వం గురించి కొన్ని మాటలు ...... | 28 |
| మనోవాంఛల దాస్యం జీవితంపై వేసే దుష్ప్రభావం-3 ...... | 30 |
| దురాక్రమణల దుష్ట చరిత్ర ...... | 32 |


**అభివృద్ధిపై దృష్టి పెట్టండి...**




సీఎంగా చంద్రబాబు
పవనేమో డిప్యూటీ
పొత్తులోన భాజపా
అదిరిందిలే బ్యూటీ!

జగన్ను తిట్టడంలో
పడకండోయ్ పోటీ
ఆంధ్రా అభివృద్ధిపై
నిలపండోయ్ దృష్టి!!

**– యం.డి. ఉస్మాన్ ఖాన్**

# ఆలోచన

## నీటు స్కాము

నీట్ ప్రశ్నా పత్రం లీక్ అయినట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నందున ప్రతిష్ఠాత్మక నీట్ పరీక్షలపై కారుమేఘాలు కమ్ము కున్నాయి. నీట్-యుజి పరీక్షను నిర్వహించే అధికారం ఉన్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విశ్వసనీయతను నిలబెట్టు కోడానికి ఏం చేస్తుందన్నది వేచి చూడాలి. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో మే 5న పెద్దసంఖ్యలో 24 లక్షలకు పైగా అభ్యర్థులు పరీక్ష రాశారు. ఈసారి 67 మంది విద్యార్థులు 100 శాతం మార్కులు సాధించారని, ఈ 67 మంది అభ్యర్థులు అఖిల భారత ర్యాంకింగ్లో మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రకటించడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. నీట్-యుజి పరీక్ష రాసిన 24 లక్షలకు పైగా అభ్యర్థులు ఉండగా, దేశవ్యాప్తంగా కేవలం లక్ష సీట్లు మాత్రమే ఉన్నాయి. ఈ విషయం 24 లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తుతో నేరుగా ముడిపడి ఉన్న సమస్య కాబట్టి ఈ ఆరోపణలపై వీలైనంత త్వరగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. డబ్బు కూడా చేతులు మారిందని, నీట్-యుజి పరీక్ష ప్రశ్న పత్రాలను ముందుగానే పొందడానికి చాలా మంది అభ్యర్థులు ఎన్టిఎ అధికారులకు లక్షలాది రూపాయలు లంచం ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై దేశంలోని వివిధ ప్రాంతాలలో నిరసనలు జరుగు తున్నాయి. ఈ కేసు కోర్టులకు కూడా వెళ్ళింది. నీట్లో అవకతవకలకు వ్యతిరేకంగా అభ్యర్థులు అనేక పిటిషన్లు దాఖలు చేశారు. నీట్ ప్రశ్నాపత్రం కుంభ కోణంపై ప్రధాని మౌనం వహించడాన్ని కాంగ్రెస్ ప్రశ్నించింది, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్నందున ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించా లని డిమాండ్ చేసింది.

నీట్-యుజి 2024 కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 9, 2024న ప్రారంభమైంది. అకస్మాత్తుగా, ఏప్రిల్ 9 నుండి 10 వరకు 2 రోజుల పాటు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు మళ్ళీ అవకాశం ఎందుకు ఇచ్చారు? అది కూడా ఒక నెల తరువాత? నీట్-యూజీ పరీక్షను మే 5న నిర్వహించగా, అదే రోజున ప్రశ్నాపత్రం లీక్ అయిందని ఆరోపణలు వచ్చాయి. అదే రోజు 120 మంది విద్యార్థులకు పరీక్షను తిరిగి నిర్వహించినట్లు ఎన్టిఎ స్పష్టం చేసింది. హర్యానాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఏఐఆర్ 62 నుండి 69 వరకు ర్యాంకులు సాధించడం ఎలా సాధ్యం? వారికి ఒకే విధమైన రోల్ నంబర్లు ఉండడం కూడా సందేహాస్పదంగా ఉంది. జాబితాలో వరుసగా 67 మంది విద్యార్థులు ఖచ్చితమైన 720 స్కోరు సాధించారు, కాని ఆ తరువాత, ఇద్దరు అభ్యర్థులు AIR 68, 69తో వరుసగా 719, 718 మార్కులు సాధించారు, ఇది నీట్ పరీక్ష మార్కింగ్ స్కీంలో సాధ్యం కాదని అంటున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ విషయంపై స్పందిస్తూ, పరీక్ష సమయంలో కోల్పోయిన సమయాన్ని పరిగణనలోకి తీసు కుని సాధారణీకరణ సూత్రాన్ని వర్తింపజేశారని, ఫలితంగా కొంతమంది అభ్యర్థులు 718 లేదా 719 స్కోర్లు పొందారని చెప్పింది.

సంక్షిప్తంగా, 24 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరైన నీట్-యుజి వైద్య ప్రవేశ పరీక్ష అనేక అవకతవకల ఆరోపణలు, దేశవ్యాప్తంగా నిరసనల నేపథ్యంలో నీట్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు యుజిసి నెట్ పరీక్ష కూడా రద్దయ్యింది. పేపరు లీకయ్యిందన్న అనుమానంతో ఈ పరీక్షను రద్దు చేశారు. మోడీ ప్రభుత్వం పేపరు లీక్ ప్రభుత్వమని కాంగ్రెస్ విమర్శించింది.

విద్యార్థులు పరీక్షల కోసం రాత్రింబవలు కష్టపడతారు. పరీక్ష పేపరు లీక్ కావడం వల్ల కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. పరీక్షలు రద్దు చేసి మరలా నిర్వ హించడం కూడా మంచి నిర్ణయం కాదు. ఒకసారి ప్రిపేర్ అయిన విద్యార్థి మరలా ప్రిపేర్ అవ్వడానికి మానసికంగా సిద్ధం కావలసి వస్తుంది. చాలా మంది నిరాశ వల్ల ప్రిపరేషన్ కోల్పోతారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే పేపర్ లీక్ నేరస్తుల పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి.

అబ్దుల్ వాహెద్



# చిచ్చుపెడుతున్న మతతత్వం

బక్రీద్ పండుగకు ముందు మతతత్వ శక్తులు రెచ్చిపోవడం గత కొంతకాలంగా జరుగుతూ వస్తున్నదే. అదే ఇప్పుడు కూడా మరోసారి పునరావృతమయ్యింది. మెదక్‌లో జూన్ 15వ తేదీన మతతత్వ శక్తుల వీరంగాలు చివరకు ఘర్షణలకు కారణమయ్యాయి.

బక్రీద్ సందర్భంగా ముస్లిములు ఖుర్బానీ ఇవ్వడం అనేది సంప్రదాయంగా వస్తున్నది. దీనిని అడ్డుకోడానికి మతతత్వ శక్తులు ప్రయత్నించడం, ఈ మతతత్వ రాజకీయాలు వారికి ఓట్లవాన కురిపించడం ఇంతవరకు జరుగుతూ వస్తున్నదే. పశువులను కబేళాలకు తరలిస్తున్నారని, వాటిని బక్రీద్ సందర్భంగా ఖుర్బానీ చేస్తారని ఆరోపిస్తూ మెదక్‌లో భారతీయ జనతాపార్టీ, విశ్వహిందూ పరిషద్, హిందూవాహిని సంస్థలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ ఘర్షణల్లో దాదాపు డజను మంది గాయపడ్డారు. గోరక్షక దళాల పేరుతో పశువుల రవాణాను అడ్డుకుని హంగామా సృష్టించారు.

ఈ మార్చిలోనే వచ్చిన వార్త ఏమిటంటే, ప్రపంచంలో అత్యధికంగా గొడ్డు మాంసం ఎగుమతి చేస్తున్న దేశాల్లో భారతదేశం రెండవ స్థానంలో ఉంది. భారతదేశంలో అతి పెద్ద గొడ్డుమాంసం ఎగుమతి చేస్తున్న ఆరు కంపెనీల్లో నాలుగు కంపెనీల యాజమాన్యం పూర్తిగా హిందువులదే. అయినప్పటికీ ముస్లిములను మాత్రమే గొడ్డుమాంసం పేరు

చెప్పి వేధించడం భారత రాజకీయాల్లో ఓటర్లను ఆకట్టుకునే ఎత్తుగడగా మతతత్వ శక్తులకు ఓట్లవాన కురిపిస్తూ వచ్చింది. గోరక్షక దళాలు ఈ గొడ్డుమాంసం ఎగుమతి కంపెనీకి రవాణా అవుతున్న పశువులను ఎందుకు అడ్డుకోవన్నది ప్రజలు ఆలోచించవలసిన ప్రశ్న.

హిందూ పండుగల సందర్భంగా జంతుబలి జరగడం లేదా? అయినా ఈ విషయాలేవీ మీడియాలో పెద్దగా చర్చకు రావు. బక్రీద్ పండుగ వస్తున్నప్పుడే చాలా మందికి జంతుప్రేమ పుట్టుకువస్తుంది. భారతదేశంలో శుద్ధ శాకాహారులు ఎంత మంది? మాంసాహారులు ఎంత మంది? కేవలం ముస్లిములు మాత్రమే మాంసాహారులా? దేశంలో కేవలం 20 శాతం మంది మాత్రమే శాకాహారులని, మిగిలిన 80 శాతం మాంసాహారులేనని మొన్నీమధ్య ఒక అధ్యయనం వచ్చింది. పశువులను కబేళాల్లో వధించకుండానే ఈ మాంసాహారులకు మాంసంతో చేసిన వంటకాలు అందుబాటులోకి వస్తున్నాయా?

మెదక్‌లో జరిగిన ఘర్షణలే మాత్రం కాదు, ఇటీవల ఇలాంటి అనేక ఇతర సంఘటనలు కూడా జరిగాయి. దాద్రిలో అఖ్లాక్ ఇంటిలో గొడ్డుమాంసం దొరికిందని కొట్టి చంపేసిన సంఘటన అందరికీ తెలిసిందే. గొడ్డుమాంసం అవునా కాదా అన్నది తేల్చకుండానే హత్య చేసేశారు. బీజేపీకి చెందిన నాయకుడు కిరణ్ రిజిజు తాను గొడ్డుమాంసం తింటానని బాహాటంగానే చెప్పాడు. మరి ఈశాన్య రాష్ట్రాల్లో ఈ గొడ్డుమాంసం రాజకీయాలు ఎందుకు చేయడం లేదు?

గోరక్షక దళాల పేరుతో ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన హింసాకాండలో గాయపడిన సద్దాం ఖురైషీ మరణించాడు. మొత్తం ఇద్దరు ఈ దాడిలో మరణించారు. గోరక్షక దళాల మూకహత్యలు ఇప్పటికి ఎన్ని జరిగాయి? ఎంతమందికి శిక్షలు పడ్డాయి? ఇదే నెలలో మధ్యప్రదేశ్‌లో మాండ్లా జిల్లాలో ప్రభుత్వం పదకొండు మంది ఇండ్లను కూల్చివేసింది. కారణం వారి ఇంట్లో గొడ్డుమాంసం ఉందని పోలీసులు కనిపెట్టారట. ఆ పదకొండు మందిపై కేసులు కూడా పెట్టారు. గొడ్డుమాంసం ఉండడం దేశంలో ఒక రాష్ట్రంలో నేరం, కాని ఈశాన్య రాష్ట్రాల్లో అది నేరం కాదు. పైగా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన మంత్రిగారు స్వయంగా గర్వంగా చెప్పుకుంటాడు. కేరళలో కూడా నేరం కాదు. దేశంలోని ఈ చట్టం విషయంలోనే ఏకరూపత లేదు. యూనిఫాం సివిల్ కోడ్ గురించి కాకిగోల చేసే రాజకీయాలు నడుస్తుంటాయి. గొడ్డుమాంసం ఉంటే ఇల్లు కూలగొడతారా? దేశంలో గొడ్డుమాంసం తినేవారు ముస్లిములు మాత్రమేనా? ఈ పరిస్థితి ఎలాంటి పాలనను సూచిస్తుంది?

ఇంతకు ముందు చెప్పుకున్నట్లు దేశంలో బక్రీద్ పండుగకు ముందు ఈ మతతత్వ రాజకీయ శక్తులు ఉత్సాహంతో వీరంగాలు వేస్తుంటాయి. ముంబయిలోను మీరా రోడ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఒడిశాలోని బాలాసోర్‌లో కూడా ఇదే జరిగింది. గోవధపై ప్రజలు ఆగ్రహించడం వల్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని తెలుస్తోంది. విచిత్రమేమిటంటే, దేశంలో గొడ్డుమాంసం కంపెనీలు విదేశాలకు గొడ్డుమాంసం రవాణా చేయడంపై మతభావాలు గాయపడడం లేదు. ఎక్కడా ఎలాంటి నిరసనలు కనబడడం లేదు. కాని బక్రీద్ పండుగ సందర్భంగా మాత్రం ఇలాంటివి రెచ్చిపోతుంటాయి. హిమాచల్ ప్రదేశ్లో ఒక ముస్లిం ఖుర్బానీ చేసిన ఫోటో వాట్సప్ స్టేటస్ లో పెట్టినందుకు అతని దుకాణంపై దాడి చేసి బీభత్సం సృష్టించారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరిగిందని తెలుస్తోంది. అలీగఢ్‌లో మూకదాడి చేసి ముహమ్మద్ ఫరీద్ అనే యువకుడిని చంపేశారు. ఈ కేసులో అరెస్టయిన వాళ్ళను విడుదల చేయాలని బీజేపీ ఎమ్మెల్యేతో సహా మతతత్వ నేతలు ప్రదర్శనలకు దిగారు. రాష్ట్రంలో యోగీ ప్రభుత్వం ఉందని, బుల్డోజర్లు నడుస్తాయని బెదిరించడమే కాదు, అల్లర్లకు కూడా దిగారు. కొంతకాలం క్రితం జమ్ములో చిన్నారిపై అత్యాచారం, హత్య కేసులో కూడా అక్కడి బీజేపీ నేతలు నిస్సిగ్గుగా నిందితుల కోసం ర్యాలీ నిర్వహించిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. దేశంలో రాజకీయాలు ఏ స్థాయికి దిగజారాయో చెప్పే ఉదాహరణలివి.

మెదక్ సంఘనటలో గాయపడిన వారికి చికిత్స చేస్తున్న ఆసుపత్రిపై కూడా దాడి చేశారని వార్తలు వచ్చాయి. తెలంగాణలో కూడా ఇది ఏదో అరుదైన సంఘటన ఏమీ కాదు. ప్రతి సంవత్సరం బక్రీద్ సందర్భంగా ఇలాంటి సంఘటనలు జరుగుతూ వస్తూనేఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాదులో

ఇలాంటి సంఘటనలు చూస్తూనే ఉన్నాం. ఇటీవల రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది ఎం.పీ.స్థానాల్లో విజయం లభించింది. దీంతో రాష్ట్రంలో మతతత్వ శక్తులు రెచ్చిపోతున్నాయని మజ్లిస్ నేతలంటున్నారు. మెదక్‌లో కూడా బీజేపీ గెలిచింది. గతంలో కూడా మెదక్‌లో అల్లర్లు జరిగిన చరిత్ర ఉంది. 2012లో రెండురోజుల పాటు కర్ఫ్యూ విధించవలసి వచ్చింది.

ఏది ఏమైనా గొడ్డుమాంసంపై స్పష్టమైన నిర్దేశాలు ప్రభుత్వం నుంచి రావలసిన అవసరం ఉంది. గేదెలు, బర్రెలు, ఎద్దులు అన్నింటితో సహా గొడ్డుమాంసం నిషిద్ధమా? కేవలం గోవధ మాత్రమే నిషిద్ధమైతే ఇతర పశువుల విషయంలో ఈ హంగామా ఎందుకు? దేశంలో గొడ్డుమాంసం ఎగుమతి చేస్తున్న కంపెనీల్లో పశువధపై మౌనం ఎందుకు? దేశంలో అనేక హోటళ్లలో, పెద్దపెద్ద హోటళ్ళలో ఈ మాంసం లభించడం లేదా? వాటిపై నోరెత్తడం లేదు ఎందుకని? దేశంలో ఈశాన్య రాష్ట్రాలు, కేరళ వంటి రాష్ట్రాల్లో గొడ్డు మాంసంపై నిషేధం ఎందుకు లేదు? ఒకే దేశం ఒకే చట్టం అంటున్నప్పుడు ఒకే చట్టాన్ని దేశవ్యాప్తంగా ఎందుకు అమలు చేయడం లేదు? గొడ్డుమాంసం పూర్తిగా నిషిద్ధమని, ఈ నిషేధం పరిధిలో ఎద్దులు, బర్రెలు కూడా వస్తాయని ప్రకటించి, బక్రీద్ సందర్భంగానే కాదు, ఎగుమతులకు కూడా వీటిని వధించే అనుమతి లేదని ప్రకటించి కఠినంగా ఈ నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? ఈ ప్రశ్నలు అడిగి నిలదీయవలసింది ప్రజలే. ✤


# ఖుర్ఆన్ అవగాహనం (తఫ్‌హీముల్ ఖుర్ఆన్)

(1 నుండి 10వ సంపుటం వరకు వివరాలు )

| సంపుటం | సూరా పేర్లు | సూరాలు | పేజీలు | హదియ |
|---|---|---|---|---|
| 1. | 1. అల్ ఫాతిహా 2. అల్ బకర 3. ఆలి ఇమ్రాన్ | 3 | 266 | 450-00 |
| 2. | 4. అన్ నిసా 5. అల్ మాఇద 6. అల్ ఆన్ఆమ్ | 3 | 268 | 300-00 |
| 3. | 7. అల్ ఆరాఫ్ 8. అల్ అన్‌ఫాల్ 9. అత్ తౌబా 10. యూనుస్ 11. హూద్ 12. యూసుఫ్ | 6 | 440 | 300-00 |
| 4. | 13. అర్ రా'ద్ 14. ఇబ్రాహీమ్ 15. అల్ హిజ్ర్ 16. అన్ నహ్ల్ 17. బనీ ఇస్రాయీల్ 18. అల్ కహ్ఫ్ 19. మర్యమ్ 20. తాహా 21. అల్ అన్బియా | 9 | 424 | 400-00 |
| 5. | 22. అల్ హజ్జ్ 23. అల్ మూ'మినూన్ 24. అన్ నూర్ 25. అల్ ఫుర్‌కాన్ 26. అష్ షుఆరా 27. అన్ నమ్ల్ | 6 | 422 | 250-00 |
| 6. | 28. అల్ కసస్ 29. అల్ అన్కబూత్ 30. అర్‌రూమ్ 31. లుక్మాన్ 32. అస్ సజ్దా 33. అల్ అహ్జాబ్ 34. సబా 35. ఫాతిర్ | 8 | 424 | 400-00 |
| 7. | 36. యాసీన్ 37. అస్‌సాఫ్ఫాత్ 38. సాద్ 39. అజ్ జుమర్ 40. అల్ మూ'మిన్ 41. హామీమ్ అస్ సజ్దా 42. అష్ షూరా 43. అల్ అహ్ఖాఫ్ 44. అద్ దుఖాన్ 45. అల్ జాసియహ్ 46. అల్ ఆహ్ఖాఫ్ 47. ముహమ్మద్ | 12 | 456 | 400-00 |
| 8. | 48. అల్‌ఫత్హ్ నుండి 59. అల్ హష్ర్ | 12 | 408 | 400-00 |
| 9. | 60. అల్ ముమ్తహీన నుండి 77 అల్ ముర్సలాత్ | 18 | 412 | 400-00 |
| 10. | 78 అన్ నబా నుండి 114 అన్ నాస్ వరకు | 37 | 420 | 400-00 |

3,700-00

డిస్కౌంటు తరువాత
2,220-00

TELUGU ISLAMIC PUBLICATIONS TRUST
Central Bank of India, Noor Khan Bazar Branch, Hyderabad
A/c. No. 1042789779 IFSC Code. CBIN0282407

మరిన్ని వివరాలకు సంప్రదించండి: ✆ 9700255736

పోస్టల్ చార్జీలు అదనం

అధ్యాయం -13

35

# క్రీడా ధన శ్రేష్ఠుడు

ఎస్.ఎమ్. మలిక్

## నౌకాస్థంబాల యుద్ధం

మధ్యధరా సముద్రంలో ఆఫ్రికా ఉత్తరాన అలెగ్జాండ్రియ, లిబియాకు మధ్యన 'మత్రూ' అనే చోట ముస్లిములకు రోమనులకు మధ్య సముద్ర యుద్ధం జరిగింది. రోమనుల వద్ద ఉన్నన్ని ఓడలు ఒకే చోట ముస్లిములు ఎన్నడూ చూడ లేదు. గాలి వీచే దిశ కూడా ముస్లిములకు అనుకూలంగా లేదు. ఆ పరిస్థితుల్లో ముస్లిములు తమ ఓడల్ని నిలిపిన చోటికి కాస్త దూరంలో రోమనులూ తమ ఓడల్ని నిలిపారు. ఆ పైన కాస్సేపటికి గాలి స్తంభించి కాస్త అనుకూలత ఏర్పడింది.

## ఆ రాత్రి

ముస్లిములు రోమనులతో సంధి ఒడంబడికను, అలా కాకపోతే నేల మీద యుద్ధాన్ని కోరుకున్నారు. రోమనుల సేనా నాయకత్వం స్వయంగా కాన్‌స్టంటైన్ వహిస్తున్నాడు. దానికి రోమనులు అహంకారంతో సమ్మతించలేదు. వారు తమకు సముద్ర యుద్ధంలోగల పూర్వ అనుభవం మీద భరోసా వల్ల నిక్కు చూపారు. అది చాలా మటుకు సరయినదే. ముస్లిము లకు సముద్ర యుద్ధం కొత్తదే. ముస్లిములు పరస్పర సలహా సంప్రతింపుల మేరకు ఆ రాత్రి దైవం సమక్షంలో నివేదనలూ, ఆర్ద్రత నిండిన వేడుకోళ్ళలో గడిపారు.

వారి ఈ ప్రార్థనలు తేనెటీగల ఝుంకారంలా వినిపిస్తూ ఉంటే నేపథ్యంలో సముద్రపుటలలు నిలిచిన ఓడలతో ఢీకొని లయబద్ధంగా సంగీతం వినిపిస్తున్నాయి. మరోవైపు రోమనులు రాత్రంతా బాకా ఊదుకుంటూ గడిపారు! ఇంకా అనుభవ శూన్యులయిన తమ సైనికుల సౌకర్యం కొరకు తమ నావల్ని శత్రువుల నావలకు దగ్గరగా తీసుకు వెళ్ళి తాళ్ళతో గట్టిగా కట్టి వేశారు. ఆ దృశ్యం సముద్రంలో పన్నెండు వందల ఓడల ఓ మైదానంగా మారిపోయింది!

## కాన్‌స్టంటైన్ హత్య

తెల్లవారిన తరువాత రోమనులు యుద్ధం మొదలెట్టారు. ఓడల పైన బారులు తీరిన ముస్లిముల పైకి లంఘించి వారి వరుసల్ని ఛేదించారు. చరిత్రకారుల ప్రకారం 'రక్తం నీటిని లోబరచుకుంది', 'సముద్రంలో రక్తం ఏరులయి పారింది.' విరోధుల సమక్షంలో ముస్లిములు స్థిరత్వం కన బరిచారు, అనితర సాధ్యమయిన సహనాన్నీ ప్రదర్శించారు. ఫలితంగా రోమనుల నౌకాదళం పరాజితమయింది. పట్టు బడితే పరాభవం పాలవవలసి వస్తుందని భావించి పారి

పోతున్న కాంస్టంటైన్‌ని రోమనులే చంపివేశారు.

ఆ పోరులో రోమనుల నౌకాదళంలోని నావికులనూ, నౌకా నిర్మాణ నిపుణుల్నీ సంహరించకుండా, అమీరుల్ మూ'మినీన్ ఆదేశం మేరకు, వారి ద్వారా ప్రయోజనం పొందే ప్రయత్నం చేశారు ముస్లిములు. ఫలితంగా ఆ విద్యల్లో ముస్లిములు ఎంతో నైపుణ్యం గడించగలిగారు. తన్మూలంగానే అబ్దుల్లా బిన్ అబీ సర్హ్ కాలంలో రోమనులు తమ నౌకా శక్తి నంతటినీ వెచ్చించి ఈజిప్టు పైన దాడి జరిపినప్పుడు మహనీయ ముఆవియ తన నౌకాదళంతో వారి సహాయానికి రాగలిగారు.

ఆ సందర్భంలో మధ్యధరా సముద్రంలో అంతకుముందు జరగనంత పెద్ద పెట్టున నౌకాదళ పోరాటం సంభవించింది. అలా సిరియా, ఉత్తర ఆఫ్రికా సముద్ర తీరంలోని నగరాలు, ఆ ప్రాంతం రోమనుల వినాశ కార్యకలాపాల నుండి సురక్షితమయి పోయాయి.

## మహనీయ ఉస్మాన్(ర) ప్రస్ఫుటమయిన సేవలు

వాస్తవమేమంటే మహనీయ ఉమర్(ర) అమరగతి నొందిన తరువాత తిరుగుబాటుల కారణంగా ఇస్లామీయ రాజ్య ప్రతిష్టకు ఎనలేని నష్టం వాటిల్లింది. దాని ఔన్నత్యాన్ని పునరుద్ధరించడంలో మహనీయ ఉస్మాన్(ర) పాత్ర, దైవ కృప వల్ల ఎంతో ఘనమయిందీ ప్రభావ వంతమయింది. క్లుప్తంగా దాన్ని ఇలా పేర్కొనవచ్చు :

తిరుగుబాటుదారులు, తలబిరుసు గలవారు కడకు విధేయులయ్యారు. ఇంకా అటువంటి తలంపు గలవారికి గట్టి గుణపాఠం లభించింది.

ఇస్లామీయ విజయాల పరిధిని తిరుగుబాటు తలెత్తిన ప్రాంతాలను దాటి మరీ విస్తృత పరచడం జరిగింది. ఆ విధంగా ఆ ప్రాంతాల్లో తలదాచుకున్న తిరుగుబాటు దారులు ఎవరయినా ఉంటే వారిని నిలువరించడానికి. ఆ నగరాల్లో ఏవయినా విద్రోహాలు తలెత్తినట్లయితే అణచివేయడానికి ఇది దోహదపడింది.

పరాజిత ప్రాంతాల పరిరక్షణ కొరకు నియమానుసారం నియమ నిబంధనలు రూపొందించి ఆ ప్రాంతాలను పర్యవేక్షించడం జరిగేది.

★★★

# అధ్యాయం 13

# యూదుల కుతంత్రాలు

యూదులు ప్రవక్త ముహమ్మద్(స) ప్రభవనకు పూర్వం రెండు వేల ఏళ్ళుగా దైవ ధర్మ సంస్థాపన దిశలో, ప్రపంచ ప్రజల మార్గదర్శకత్వ స్థానంలో దైవం చేత నియమితులయిన జాతి. ఈ సుదీర్ఘ కాలంలో వారిలో ఎందరో ప్రవక్తలు ఆవిర్భవించారు. అయినా ప్రవక్తల బోధనల్ని మాటిమాటికీ ఆ జాతి పెడచెవిన పెడుతూ వచ్చినందు వల్లనూ, ప్రవక్తల్ని రకరకాలుగా హింసించిన కారణంగానూ ఆ ప్రజల్లో నైతికంగా అనేక ఎగుళ్ళు దిగుళ్ళు, రుగ్మతలు చోటు చేసుకున్నాయి. తౌరాత్ (పాత నిబంధన), ఇంజీల్ (క్రొత్త నిబంధన నాలుగు గ్రంథాలు) వీరి ఈ గాథలతో నిండి ఉన్నాయి.

## ఏసుక్రీస్తు(అ) పట్ల వారి వైఖరి

దివ్య కుర్‌ఆన్ కూడా యూదుల ఈ దుశ్చేష్టల గాథల్ని అనేక చోట్ల ఉటంకిస్తుంది. కడకు మహనీయ ఈసా (ఏసుక్రీస్తు) (అలైహిస్సలామ్), కూడా వారి అవిధేయతల వల్ల కలిగే దురంతాల పట్ల వారిని మరీ తీవ్రంగా హెచ్చరించారు. వారి శిలాహృదయతకు ఒక్క ఉదాహరణ చాలు. ఆ రోజుల్లోనే ఓ విశృంఖల నాట్యకత్తె కోరినందుకు ప్రవక్త యహ్యా (యోహాను)(అ) శిరస్సు ఖండించడం జరిగింది! ఆ దుర్ఘటన జరిగిన కొన్నేళ్లకే, యూదుల రిబ్బీయూల(ప్రధాన యాజకుల, మతాచార్యుల) కోరిక మేరకు, మహనీయ ప్రవక్త ఈసా(అ)ను పట్టి పలువిధాల కించపరచడంతోపాటు ఆయనకు ఉరిశిక్ష విధించేలా ప్రయత్నం చేయడమూ జరిగింది.

కొందరు సత్యకాముకులు తప్ప, ఎవ్వరూ దౌర్భాగ్యులయిన యూదుల కుచేష్టల పట్ల మొరపెట్టుకున్న వారూ లేకపోయారు. మరీ దారుణం ఏమిటంటే, రోమను గవర్నర్ పొంటియస్ పిలాతుస్ (పొంతి పిలాతు) ఆ దైవాగ్రహానికి అర్హులయిన యూదుల్ని, పండుగ రోజున సంప్రదాయాన్ని అనుసరించి ఉరి శిక్షకు గురయిన వారిలో ఒకరిని విడుదల చేయగలను, ఎవరిని చేయమంటారు, ఏసుక్రీస్తునా లేదా బరబ్బ దొంగనా? అని అడిగితే యూదుల సమూహం ముక్త కంఠంతో బరబ్బను విడుదల చేసి ఏసును శిలువ నెక్కించమంటుంది![1]

---

*1. ఈ వృత్తాంతం మొత్తం "మత్తయి : 27: 1-26 లోను, మార్కు: 15: 1-15లోను, లూకా: 23: 1- 25లోను, యోహాను: 18: 28 - 40 లోను" సవివరంగా ఉటంకించడం జరిగింది.* ***- మలిక్.***

ఈ సంఘటనలు జరిగిన పాతికేళ్ళ లోపునే క్రీ. శ. 65లో రోమనులు దాడి చేసి యూదుల్ని సర్వనాశనం చేయడంతో పాటు యెరూషలేము నగరాన్ని, సోలొమన్ దేవాలయాన్ని పడగొట్టి ధ్వంసం చేసివేశారు. ఆ సందర్భంలో ఒక్క యెరూష లేములోనే హతులయిన యూదుల సంఖ్య ఒక లక్షా 33 వేలు. వేలాది మందిని బానిలుగాను, ఈజిప్టు గనుల్లో కూలీలు గానూ ఇంకా అసంఖ్యాక యూదుల్ని ఎంఫీ థియే టర్ (Amphitheater)లలో ప్రయోగాలకుగాను పంపడం జరిగింది. మరి సుందరాంగులయిన యూదు కన్యల్ని రోమను సిపాయీలు తమ కొరకు ప్రత్యేకించుకున్నారు!!

### ప్రవక్తశ్రీ(స) పట్ల వారి వైఖరి

ప్రవక్త మహనీయుల(స) ఆవిర్భావం గురించి మునుపటి దైవిక గ్రంథాలలో పూర్వ ప్రవక్తల భవిష్యవాణి ఉన్నప్పటికీ యూదులు దాన్ని మరుగుపరచడానికే ప్రాధాన్యతనిచ్చారు. క్రీ.శ. 571 ఏప్రిల్ 20వ తేదీన ప్రవక్త మహనీయుని జననం జరిగిన పిదప ఆయన ఎవరో తెలిసినప్పటికీ యూదులు తమ ప్రవృత్తి రీత్యా ఆయన్ని చంపడానికి కుట్రలు పన్నారు, విషమూ నిచ్చారు, మదీనా ఇస్లామీయ రాజ్యం పైకి తిరస్కా రులు దాడికి సన్నాహాలు చేశారు, మరెన్నో అఘాయిత్యాలకూ కారణమయ్యారు. ఇవన్నీ వారి కుచేష్టల జాబితాలోని కొన్ని అంశాలు మాత్రమే.

కనుక ఇన్ని హెచ్చరికలూ వారి పైన ప్రభావం చూపక పోయి నప్పుడు దైవం వారి శాపగ్రస్తతను వారి పైన చిరకాలానికి గాను రుద్దివేశాడు. ఆ నిర్ణయం ప్రకారం యూదుల్ని ఇస్లా మీయ రాజ్య పరిధి నుండి తరిమి వేయడమూ జరిగింది. ఇక వారు దెబ్బ తిన్న పాము లాగా మెలికలు తిరుగుతూ ఉండి పోయారు. వారు తిరిగి కాటు వేయడానికి అవకాశం కొరకు నిరీక్షిస్తూ వచ్చారు. [2]

---


*2. యూదుల కుట్రలు కుతంత్రాలను గురించిన వివరాలు తెలుసు కునేందుకు రచయిత పుస్తకం, "ఆదర్శమూర్తి ముహమ్మద్(స)" చదవండి.* **- ప్రకాశకులు**


సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

## ముఖ్య ఆశయాలు

- సమాజంలో ప్రజాస్వామ్య విలువలు సర్వసామాన్యం కావడానికి, మానవుల మధ్య సోదరభావం పెంపొందడానికి, అంటరానితనం, నిమ్నోన్నతలూ, భేదభావాలు సమసిపోవడానికి, సాంఘిక న్యాయం నెలకొనడానికి ప్రజాచైతన్యాన్ని మేల్కొల్పడం.
- ముస్లిములు ముస్లిమేతరుల మధ్య సదవగాహన, సామరస్యం ఏర్పరచే వారధిని సృష్టించడం.
- ఇస్లాం, ముస్లింలు, ఇస్లామీయ ఉద్యమం గురించి ఏర్పడి ఉన్న అపార్థా లను, అపోహలను తొలగించటం.
- ఇస్లాం యొక్క నిజమైన బోధనల్ని ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా ప్రజలందరికీ తెలియజేయడం.


‘చరితార్థులు’-2



# నవాబ్ సి. అబ్దుల్ హకీం సాహెబ్

## (1863-1938)

**52**






**9440241727**

బ్రిటిష్ పాలనను, దోపిడీని ఎదిరించిన భారతీయుల చరిత్రలో ప్రజల సమైక్యతే ప్రత్యేక లక్షణమని నిరూపించడం ధ్యేయంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం అమర వీరుల గురించి చరిత్రకారుడు, బహుగ్రంథకర్త **సయ్యద్ నశీర్ అహమ్మద్** రూపొందించిన ఆల్బమ్ ‘చరితార్థులు’ - 2 (తెలుగు) THE IMMORTALS- 2 (ఇంగ్లీషు) నుండి గీటురాయి పాఠకుల కోసం ప్రత్యేకం

**జాతీయోద్యమానికి** ఆర్థిక పరిపుష్టి కలుగజేయడానికి మాత్రమే కాకుండా జ్ఞానాన్ని ప్రజాస్వామీకరించేందుకు అవసరమగు విద్యా, ధార్మిక వ్యవస్థల స్థాపనకు తన కష్టార్జితాన్ని మంచినీళ్ళ ప్రాయంగా వ్యయం చేసిన నవాబ్ చెపిల్లాయ్ అబ్దుల్ హకీం సాహెబ్ తమిళనాడు రాష్ట్రం, వెల్లూరు జిల్లాలోని కలివిషారం గ్రామంలో 1863లో జన్మించారు. ఆయన తండ్రి చెపిల్లాయ్ సిద్దీఖీ హకీం సాహెబ్ వ్యాపారి. ఆయన పూర్వీకులు తంజావూరు జిల్లా నుండి వచ్చి కలివిషారంలో స్థిరపడ్డారు. అబ్దుల్ హకీం చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో, చిన్నాన్న సి. అబ్దుల్ రజాక్ పర్యవేక్షణలో ఎంతో శ్రమించి విద్యాబుద్ధులను, వ్యాపార దక్షతను వంట పట్టించుకున్నారు. నమ్మకం, సత్యం, న్యాయం సూత్రాల ఆధారంగా సాగిన ఆయన వ్యాపార, వ్యవహార సరళి సత్ఫలితాలను ఇవ్వడంతో వ్యాపారరంగాన నిలదొక్కుకున్నారు. 1884లో వ్యాపార విస్తృతిలో భాగంగా చెన్నయ్ చేరుకున్న అబ్దుల్ హకీం పలు వ్యాపారాలు చేస్తూ 1907లో తోళ్ళ పరిశ్రమలో ప్రవేశించి అచిరకాలంలో జాతీయంగా–అంతర్జాతీయంగా ఆ రంగాన్ని శాసించగల శక్తిసామర్థ్యాలను సంతరించుకుని, సంపదను సృష్టించుకున్నారు. భారతదేశంలోని అన్ని రంగాలలో ఆధిపత్యం చలాయిస్తున్న బ్రిటిషర్ల అర్హతను ప్రశ్నిస్తూ ప్రజాజీవన రంగంలో ప్రవేశించిన జాతీయోద్యమకారుడు యాఖూబ్ హసన్ సేట్ (1875–1940) సహచర్యంలో భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్ కార్యక్రమాలలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆంగ్లేయులతో పోరాడుతున్న వ్యక్తులకు, సంస్థలకు, వ్యవస్థలకు ఇతోధికంగా ఆర్థిక సహకారం అందించారు. 1908లో మద్రాసు ప్రాంతీయ ముస్లింలీగ్ ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో తన అధ్యక్షతన ‘ముస్లిం ప్రోగ్రసివ్ పార్టీ’ని స్థాపించారు. ఈనాడు పలు విద్యాసంస్థలతో ప్రజలకు జ్ఞాన సంపదను పంచుతున్న ‘మేలవిషారం ముస్లిం ఎడ్యుకేషన్ సొసైటీ’ ని ఆయన 1919లో స్థాపించారు. 1923లో కాకినాడలో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు హాజరవుతున్న ప్రముఖ నాయకుల రాకపోకల ఏర్పాట్లు చూడటమే కాకుండా, తన మందీమార్బలంలో కాకినాడ వెళ్ళి ఆహార ఏర్పాట్లు కూడా అబ్దుల్ హకీం స్వయంగా పర్యవేక్షించారు. 1930లో మద్రాసు షరీఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. 1933లో వెల్లూరు వచ్చిన మహాత్మాగాంధీ బీహార్‌లోని హరిజనుల ఉద్ధరణకు, రాజగోపాలాచారి జాతీయోద్యమ కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అడగ్గానే ఆ నేతలు ఊహించనంత భారీ మొత్తాలను అందించి అబ్దుల్ హకీం అందర్ని ఆశ్చర్యచకితుల్ని చేశారు. 1937లో మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎంపికయ్యారు. ఈ విధంగా ఇటు విద్యా–వైద్యం, సాంఘిక–ధార్మిక–సహాయక వ్యవస్థల ఏర్పాటుకు, అటు జాతీయోద్యమానికి తనదైన తీరులో ఆర్థిక అవసరాలు తీర్చుతూ ‘మహాదాత’గా ఖ్యాతిగాంచిన నవాబ్ చెపిల్లాయ్ అబ్దుల్ హకీం సాహెబ్ 1938 జనవరి 28న చివరిశ్వాస విడిచారు. ✤

# ఆరోగ్యమే మహాభాగ్యం

సబ




**మనిషికి** ఆరోగ్యం చాలా ముఖ్యం. అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యం అల్లాహ్ ప్రసాదించిన గొప్ప వరం. అందువల్ల మనం ఎల్లప్పుడూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలి. ఆరోగ్యంగా ఉన్నప్పుడు సాధారణంగా మనిషి తనకు లభించిన ఈ గొప్ప వరప్రసాదాన్ని గుర్తించడు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంటాడు. కానీ కాస్త జ్వరం వచ్చినా తట్టుకోవడం కష్టమవుతుంది. హఠాత్తుగా ఆరోగ్యం పాడయితే అప్పుడు ఎంత గొప్ప వరాన్ని కోల్పోయాడో అర్థమవుతుంది. అందువల్ల ప్రసాదించిన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ అల్లాహ్ పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలి. ప్రవక్త (స) ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి ఎన్నో హితవులు పలికారు. అంతేకాదు ఎన్నో సూచనలు కూడా చేశారు. వాటినే తిబ్బె నబవీ పేరుతో పిలుస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రవక్త (స) చెప్పిన సూచనలు చూద్దాం.

నిజానికి మనిషి క్షేమంగా ఉండటానికి క్షమాగుణం, దుఆల కన్నా గొప్పది ఏదీ లేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసాదించిన అనేక ప్రవచనాల్లో ఈ వాస్తవాలు తెలుస్తున్నాయి.

ఆరోగ్యం గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు– ఆరోగ్యం సిరి సంపదలు దైవం ఇచ్చిన వరప్రసాదాలు. ప్రజలు సాధారణంగా వీటి విషయంలో మోసానికి నిర్లక్ష్యానికి గురవుతుంటారు.

హదీసు గ్రంథము తిర్మిజిలో ఉన్న ఒక హదీసు ప్రకారం ప్రవక్త అనుచరుల్లో ఒకరు ప్రవక్త (స) వద్దకు వచ్చి. ఓ ప్రవక్త (స) నమాజ్ తర్వాత నేను ఏది చేస్తే మంచిది అని అడిగారు. దానికి ప్రవక్త జవాబిస్తూ, ఆరోగ్యంగా క్షేమంగా

ఉండటాన్ని నీవు కోరుకో అని చెప్పారు. ఆ అనుచరులు మళ్ళీ అడిగితే నీవు ఇహలోకంలోను పరలోకంలోనూ క్షేమంగా ఉండడాన్ని కోరుకో అన్నారు. కాబట్టి వ్యాధుల నుంచి కాపాడుకోడానికి మనం దువా చేస్తూ, అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, దాంతో పాటు ప్రవక్త (స) సూచించిన విధంగా చికిత్స పద్ధతులు కూడా పాటించడం మంచిది.

వైద్యశాస్త్రంలో మూడు ముఖ్యమైన నియమాలున్నాయి. అవి **ఒకటి :** ఆరోగ్యాన్ని కాపాడడం. **రెండవది :** నష్టం కలిగించే వాటిని నివారించడం (అంటే రోగనిరోధకశక్తి పెంచడం). **మూడవది:** నష్టదాయకమైన వాటిని శరీరం నుంచి తొలగించడం. ఈ మూడు మౌలిక నియమాల గురించి అల్లాహ్ ప్రస్తావించాడు. ముఖ్యంగా హజ్ యాత్ర, ఉపవాసాలు, వుజూల నేపథ్యంలో వీటిని ప్రస్తావించడం జరిగింది.

**"కాని మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులయితే లేక ప్రయాణంలో ఉంటే, వేరే దినాలలో ఆ ఉపవాస దినాలను పూర్తిచెయ్యాలి."**
***(దివ్యఖుర్ఆన్ 2:184)***

వ్యాధిగ్రస్తుడైన వ్యక్తి తన వ్యాధి కారణంగా ఉపవాసాన్ని విరమించే అనుమతి అల్లాహ్ ఇచ్చాడు. అలాగే బాటసారి ప్రయాణంలో ఉన్నప్పుడు తన సత్తువను కాపాడుకోడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి ఉపవాసం విరమించే అనుమతి అల్లాహ్ ఇచ్చాడు. ప్రయాణంలో ఉన్నప్పుడు మనిషి శారీరకంగా అలసిపోతాడు. శరీరం శక్తిని పుంజుకోవడానికి అవసరమైన పోషకాహారం తీసుకోవలసి ఉంటుంది. అందువల్లనే బాటసారికి ఉపవాసం విషయంలో మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఉపవాసం నుంచి మినహాయింపు ఉండడం వల్ల బాటసారి శారీరకబడలికను తట్టుకుని అవసరమైన శక్తిని పొందే ఆహారం తీసుకోగలడు.

వ్యాధిగ్రస్తుడైన వ్యక్తి నీటితో వుజూ చేసుకోవడం వల్ల అతని ఆరోగ్యం దెబ్బతినేదయితే మట్టితో తయమ్ముమ్ చేసుకునే అనుమతి అల్లాహ్ ఇచ్చాడు. ఈ ఖుర్ఆన్ వాక్యాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వ్యాధినిరోధక చర్యలు తీసుకోవాలని సూచించే వాక్యాలు. శరీరాన్ని హానికారకమైన అంశాల నుంచి కాపాడాలని చెప్పే వాక్యాలు.

గుండెకు వచ్చే వివిధ వ్యాధులు, అవి ఆధ్యాత్మికమైనవి అయినా లేక భావావేశాలకు సంబంధించినవి అయినా వాటికి చికిత్స కేవలం దైవప్రవక్తలు మాత్రమే అందించారు. విశ్వప్రభువు, సృష్టికర్త గురించిన జ్ఞానం సంపాదించినప్పుడు, సృష్టికర్త పేర్లు, గుణగణాలు, ఆయన ఆదేశాల గురించి తెలుసుకున్నప్పుడు గుండెకు సాంత్వన లభిస్తుంది. దైవప్రసన్నతకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మనిషి తన స్వంత వాంఛలు, కోరికలను వదిలి దైవప్రసన్నత కోసం ప్రయత్నిస్తూ, దేవుడు నివారించిన, నిరోధించిన, నిషేధించిన వాటికి దూరంగా ఉంటూ దేవుని ఆగ్రహానికి దూరంగా ఉంటూ దైవప్రసన్నత కోసం ప్రయత్నిస్తున్నప్పుడు అతని గుండె ఎంతో ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందుతుంది. ఈ పద్ధతి తప్ప గుండె ఆరోగ్యం, సాంత్వన, జీవితం మరొకటి లేదు. ఇది దైవప్రవక్తలు చూపించిన మార్గాన నడవడం ద్వారా మాత్రమే పొందగలం.

ప్రాపంచిక కోరికలు తీర్చుకోవడం వల్ల సంతృప్తి లభించవచ్చును. కాని ఇది గుండెకు సంబధించిన ఆరోగ్యం కాదు. ఇలా కోరికల వెనుక పరుగెత్తడం వల్ల ప్రమాదం కొనితెచ్చుకోవడమే అవుతుంది. ఈ రెండింటి మధ్య తేడా గుర్తించలేని వారు మానసికారోగ్యం కోసం అలమటిస్తుంటారు. అలాంటి వారు చీకటిలో జారిపోతారు.

"బదూయిన్లు ప్రవక్త (స) వద్దకు వచ్చినప్పుడు నేను అక్కడే ఉన్నాను. వారు ప్రవక్తతో ఇలా అన్నారు, "ఓ దైవప్రవక్తా, మేము ఔషధాలు వాడవచ్చునా?" ప్రవక్త ఇలా జవాబిచ్చారు: "అవును.. ఓ దైవదాసులారా, ఔషధాలు వాడండి. చికిత్స లేకుండా అల్లాహ్ ఏ వ్యాధిని సృష్టించలేదు. ఒక్క వ్యాధికి తప్ప" అన్నారు. "ఆ వ్యాధి ఏమిటి" అని వాళ్ళు అడిగారు. "ముసలితనం" అని ఆయన జవాబిచ్చారు.

ఇమామ్ అహ్మద్ (ర.అ) ముస్నద్‌లో కూడా ఈ హదీసు ఉంది.

"చికిత్సను భూమిపైకి పంపకుండా అల్లాహ్ ఏ వ్యాధిని భూమిపైకి పంపలేదు. చికిత్సను తెలుసుకున్న వారు తెలుసుకున్నారు. ఈ చికిత్సలను తెలియనివారు తెలియకున్నారు."

వ్యాధికి తగిన మందును వాడాలని ఈ హదీసులు బోధిస్తున్నాయి. కేవలం అల్లాహ్‌పై మాత్రమే అన్ని విషయాలకు ఆధారపడాలనే విశ్వాసానికి ఇది విరుద్ధమైనది కాదు. ఎందుకంటే ఆకలి వేసినప్పుడు ఏవిధంగా అన్నం తింటామో, అలాగే దాహం వేసినప్పుడు ఎలా నీరు తాగుతామో, చలి,

వేడి నుంచి ఎలా రక్షణ పొందుతామో అదేవిధంగా వ్యాధి నుంచి కూడా రక్షణ పొందాలి. ఇది అల్లాహ్ పై ఆధారపడా లనే విశ్వాసానికి విరుద్ధమైనది కాదు. అంతేకాదు, వివిధ అవసరాలకు అల్లాహ్ ఆదేశించిన విధంగా ప్రతిస్పందించ డమే అసలైన ధార్మిక విశ్వాసం అవుతుంది.

ప్రతి వ్యాధికి చికిత్స ఉందని ప్రవక్త సెలవిచ్చారు. ఈ వాక్యం వ్యాధిగ్రస్తుడికి, వైద్యుడికి ఇద్దరికీ ఆత్మవిశ్వాసాన్ని పెంచే వాక్యం. వ్యాధికి చికిత్స ఉందనే మాట వ్యాధిగ్రస్తుడికి ఆశను పెంచుతుంది. వ్యాధితో పోరాడేలా చేస్తుంది. చికిత్సను వెదికి వ్యాధి నివారించేలా డాక్టరుకు ప్రోత్సాహమిస్తుంది. నిరాశను దరికి రానీయదు. వ్యాధికి చికిత్స చేయగలననే ధైర్యం పెరుగుతుంది.

ప్రవక్త (స) కాలంలో ఆయన సూచించిన ఆరోగ్య నియమాలే ప్రవక్త వైద్యం విధానం. దీనిపై క్రీ.శ. 1364 కాలంలో రాయ బడిన పుస్తకం తిబ్బె నబవీలో ఈ వివరాలున్నాయి. ఈ పుస్తకాన్ని ఇమామ్ ఇబ్నె ఖయ్యూమ్ అల్ జౌజియా రాశారు. ఆయన ఈ పుస్తకం రాసిన కాలంలో మానవశరీరం నాలుగు మౌలిక అంశాలతో ఏర్పడిందని నమ్మేవారు. అవి ఏమి టంటే, నీరు, నేల, నిప్పు, గాలి. కాని ఆధునిక కాలంలోని శాస్త్రవేత్తలు మానవశరీర నిర్మాణంలో అగ్ని అనేది లేదని విభేదిస్తారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన మాటలు గమనిస్తే, ఆహారం కోసం ఒక భాగం, నీటి కోసం ఒక భాగం, గాలి కోసం ఒక భాగం పొట్టలో ఉండాలని అన్నారు. ఈ హదీసు ప్రకారం ఆలోచిస్తే, ప్రవక్త మానవశరీర నిర్మాణంలో అగ్నిని ఒక భాగంగా భావించ లేదు.

కాబట్టి మానవ శరీరం మూడు ముఖ్యమైన మూలకాలను కలిగి ఉంది. అవి నీరు, ఘనపదార్థం, గాలి. గ్రీకుల ప్రకారం మానవశరీరంలో నాల్గవ మూలకం అగ్ని. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మనిషి పొట్టలో మూడు మూలకాలకు సమానమైన స్థానం కల్పించారు. అగ్ని కూడా మానవశరీరంలో మూలకమే అని ఎవరైనా వాదించవచ్చు. కాని చాలా మంది ఈ వాదనను ఒప్పుకోరు. ఎందుకంటే శరీరంలో వేడి అనేది తీసుకునే అన్నపానీ యాలు, శరీరంలో జరిగే జీర్ణక్రియల కారణంగా జనిస్తుంది. కాని ప్రత్యేకంగా ఉండదు.

మనిషి ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రవక్త సూచించిన విషయాలను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కూడా విశ్వాసి బాధ్యత. ✤


## చందాదారులకు విజ్ఞప్తి

చాలామంది పాఠకులు తమ చందా సొమ్మును బ్యాంక్ ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా చందా చెల్లించిన వారు తమ పూర్తి అడ్రసు, ఫోన్ నెంబరు లేదా సెల్ నెంబరుతో సహా ఉత్తరం ద్వారా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ తెలియజేయాలని మనవి.

**వివరాలకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి అబ్దుల్ జలీల్: 9704317015**

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపినవారు ఈ నెంబరుకు **Screen Shot** పంపి **9989903850** ఫోన్ చేయండి.

**Geeturai Weekly**
**Account No:1042789768**
Bank: **Central Bank of India**
Noorkhan Bazar Branch,
**IFSC Code. CBIN0282407**
**Hyderabad- 500 002, Telangana**

Office Address: **Geeturai Weekly**
**Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar**
**Hyderabad-02. Email:geeturaiweekly@gmail.com**

# జలం...
# జగతికి మూలం

**- ముహమ్మద్ వహీదుద్దీన్**

మానవుడికైనా, జంతు జాలానికైనా, చెట్లకైనా, క్రిమి కీటకాలకైనా నీరే ప్రాణం. జలమే ఆధారం. నీరు లేనిదే ప్రాణం లేదు. నీరు లేనిదే వనం లేదు, నీరు లేనిదే భవిష్యత్తు లేదు.

నీటి ప్రస్తావన, దాని ప్రాముఖ్యత గురించి దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా తెలిపారు :

ఎప్పుడైనా మీరు కళ్ళు తెరిచి చూశారా? మీరు త్రాగే ఈ నీటిని మేఘాల నుండి మీరు కురిపించారా లేక దానిని కురిపించేవారము మేమా? మేము తలచుకుంటే దానిని ఎంతో ఉప్పగా ఉండేలా చేయగలము. అలాంటప్పుడు మీరు కృతజ్ఞులై ఎందుకు ఉండరు? (అల్ వాఖిఅహ్ 56: 68-70)

ఆకాశం నుండి మేము సరిగ్గా లెక్క ప్రకారం ఒక ప్రత్యేక పరిమాణంలో నీటిని దించాము, దానిని భూమి లోపల నిలువ చేశాము. మేము దానిని ఎలా కోరితే అలా మాయం చేయగలం. తరువాత ఆ నీటి ద్వారా మేము మీ కొరకు ఖర్జూరపు తోటలనూ, ద్రాక్ష తోటలనూ సృష్టించాము. ఈ తోటలలో మీ కొరకు అత్యంత రుచికరమైన పండ్లు ఉన్నాయి. (అల్ మూమినూన్ - 23: 18)

అల్లాహ్ మేఘాన్ని మెల్లమెల్లగా నడపటాన్ని, దాని తునకలను ఒక దానితో ఒకటి కలపటాన్ని, తరువాత దానిని పోగుచేసి ఒక దట్టమైన మబ్బుగా మలచటాన్ని నీవు చూడవా? తరువాత దానిపై పొర నుండి వర్షపు చినుకులు రాలుతూ ఉండటాన్ని నీవు చూస్తావు. (అన్ నూర్ 24: 43)

ప్రాణం ఉన్న ప్రతి దానిని నీళ్ళతో సృష్టించామని వారు (సృష్టించే మా ఈ శక్తిని) అంగీకరించరా?

(అల్ అంబియా 21: 30)

ఆకాశం నుండి మేము శుభవంతమైన నీటిని అవతరింపజేశాము. తరువాత దాని ద్వారా తోటలనూ, పంట ధాన్యాలనూ, ఎంతో పొడవైన ఖర్జూరపు వృక్షాలనూ పుట్టించాము. వాటికి పండ్లు గుత్తులు గుత్తులుగా కాస్తాయి. ఇది దాసులకు ఉపాధినిచ్చే ఏర్పాటు. ఈ నీటితో మేము మృతభూమికి ప్రాణం పోస్తాము. (ఖాఫ్ 50: 9-11)

ఆకాశం నుండి నీళ్లను వర్షింపజేస్తున్నాము. ఆ నీళ్ళను మీకు తనివితీరా త్రాగటానికి ఇస్తున్నాము. ఈ సంపదకు యజమానులు మీరు కాదు. జీవన మరణాలను మేము కలిగిస్తున్నాము. (అల్ హిజ్ర్ 15: 22)

తన కారుణ్యానికి ముందుగా శుభవార్తలను మోసుకుపోయే వాయువులను పంపేది అల్లాహ్‌యే. తరువాత అవి నీటితో నిండిన మేఘాలను ఎత్తుకుని పోయేటప్పుడు వాటిని నిర్జీవంగా పడివున్న ఏ ప్రదేశం వైపునకైనా కదిలిస్తాడు. అక్కడ వర్షం కురిపించి (ఆ మృత భూమి నుండే) రకరకాల పండ్లను వెలికి తీసుకొస్తాడు. (అల్ ఆరాఫ్ 7: 57)

మీరు గమనించరా- అల్లాహ్ ఆకాశం నుంచి వర్షాన్ని కురిపించాడు. తరువాత దానిని ఊటలు, చలమలు, నదుల రూపాలలో భూమిలో ప్రవేశింపజేశాడు. తరువాత ఈ నీటి ద్వారా ఆయన రకరకాల పంటలు పండిస్తున్నాడు. వాటి రంగులు కూడా భిన్నంగా ఉంటాయి.

(అజ్ జుమర్ 39: 21)

సంచరించే సమస్త ప్రాణులను అల్లాహ్ నీటితో సృజించాడు. వాటిలో కొన్ని తమ పొట్ట ఆధారంగా ప్రాకుతుండగా, కొన్ని రెండు కాళ్లపై నడుస్తున్నాయి. అల్లాహ్ తాను కోరిన దాన్ని సృజిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

(అన్ నూర్ 24: 45)

నీటితో మానవుణ్ణి సృష్టించినవాడు ఆయనే. (అల్ ఫుర్ఖాన్ 25: 54)

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాలని ప్రవక్త ముహమ్మద్(స) 1400 సంవత్సరాల క్రితమే చెప్పారు. మానవ మహోపకారి ప్రవక్త(స) నీటి ప్రాముఖ్యత గురించి చెబుతూ, ''పారే నది ఒడ్డున కూర్చున్నా చుక్క నీటిని కూడా వృధా చేయకూడదు'' అని చెప్పి నీటిబొట్టు విలువను తెలియజెప్పారు.




# చరిత్రను తుడిచేయగలరా?

**గీటురాయి డెస్క్**

నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రయినింగ్ అంటే NCERT సంస్థ బాబరీ మస్జిద్ పేరును మూడు గుమ్మటాల కట్టడంగా మార్చాలని నిర్ణయించింది. అంటే సిలబస్‌లో ఇప్పుడు బాబరీ మస్జిద్ అనే పేరు కనబడదు. అలాగే అయోధ్యపై కోర్టు తీర్పును ఏకాభిప్రాయానికి ఉదాహరణగా బోధించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై మజ్లిస్ నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రతిస్పందిస్తూ దేశంలోని పిల్లలకు బాబరీ మస్జిదుపై కోర్టు చెప్పిన మాటలు తెలుసుకునే హక్కు ఉందన్నారు. 1949లో విగ్రహాలు మస్జిదులో పెట్టడం జరిగిందని, 1992లో మస్జిదును కూలగొట్టారని పిల్లలు చదవకూడదా? రథయాత్ర, రామజన్మ భూమి ఉద్యమంలో కరసేవకుల పాత్ర, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం చెలరేగిన హింస, రాష్ట్రపతి పాలనను విధించడం తదితర అంశాలను కూడా కుదించడం జరిగింది. అంటే ఈ సంఘటనలు భారతదేశంలో జరిగాయన్న వాస్తవాలను కప్పి పుచ్చాలని భావిస్తున్నారా? సిలబసులో ఈ మార్పుల గురించి ఎన్సియిఆర్టీ డైరెక్టర్ ఈ విషయాల గురించి చెబుతూ అల్లర్లు హింసాకాండల గురించి చదివితే పిల్లల్లో హింసా ప్రవృత్తి, డిప్రెషన్ పెరుగుతాయి కాబట్టి తొలగించామని చెప్పారు.

ఇంతకు ముందు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రయినింగ్ స్కూలు పాఠ్యపుస్తకాల నుంచి మొగల్ చరిత్రకు సంబంధించిన అధ్యాయాలను తొలగించింది. పన్నెండవ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకాల్లో ఈ మార్పులు జరిగాయి. ఎందుకు తొలగించారన్న ప్రశ్నకు ఎన్సీయిఆర్టీ సమాధానం ఇస్తూ అసంబద్ధంగా ఉన్న, ఓవర్ ల్యాప్ అవుతున్న అధ్యాయాలను పిల్లలపై భారం తగ్గించడానికి తొలగించామని చెప్పుకున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రకారం పనిచేస్తున్నామని చెప్పుకున్నారు. కాని చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేసిన ఈ మార్పుల పట్ల దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమయ్యింది.

అప్పట్లో కపిల్ సిబల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ గారి ఇండియా ప్రకారం మన చరిత్ర కేవలం 2014 తర్వాత ప్రారంభమవుతుంద న్నారు. హిందూ ముస్లిం ఐక్యత కోసం గాంధీజీ ప్రయత్నాలు, ఆరెస్సెస్‌పై నిషేధం, గుజరాత్ ఘోరకలి గురించి ఉన్న పాఠాలను తొలగించారని ఆయన తప్పుపట్టారు.

ఈ పాఠ్యపుస్తకాల్లో ఉన్న సిలబస్ పిల్లలకు ఉమయ్యా, అబ్బాసీ ఖలీఫాల గురించి చెప్పదు. ఇస్లామీయ సల్తనత్ రాజ్యాల గురించి చెప్పదు. ముగల్ పాలకుల గురించి చెప్పదు. దీనివల్ల జరిగేదేమిటంటే, ప్రపంచంలోని వివిధ సమాజాల్లో, భారత సమాజంలో ముస్లిము సముదాయాల గురించి తెలుసుకునే అవకాశం ఈ సిలబస్ చదివిన వారికి లేదు. ఇస్లామీయ అధ్యయనాల గురించి గత శతాబ్దాల్లో వివిధ సముదాయాల

మధ్య జరిగిన పరస్పర చర్యలు, వారి మధ్య సంబంధాల గురించి తెలుసుకునే అవకాశం లేదు. ఇస్లాం, ఇతర మతాల మధ్య సంబంధాల గురించి తెలుసుకునే అవకాశం లేదు.

ముగల్ పాలకుల పట్ల ప్రస్తుతం కేంద్రంలో రాజ్యం చేస్తున్న పాలకులకున్న విద్వేషం జగమెరిగిన సత్యమే. కాని ముగల్ పాలన గురించి తెలియకపోతే మధ్యయుగాల్లో దక్షిణాసియా సమాజాన్ని ఎలా అర్థం చేసుకోగలం. 1857లో సిపాయిల తిరుగుబాటు జరిగినప్పుడు సిపాయిలు తమకు నాయకునిగా చివరి ముగల్ చక్రవర్తి బహదూర్ షా జఫర్‌ను ఎందుకు ఎంచుకున్నారు? నిజానికి ఆయన అప్పటికి అత్యంత బలహీనుడు. ముసలివాడై పోయాడు. ఆయన చేతుల్లో ఎలాంటి అధికారాలు లేవు. అయినా చివరి ముగల్ చక్రవర్తిని సిపాయిల తిరుగుబాటులో సిపాయిలు తమ నాయకునిగా ఎంచుకోవడం వెనుక ముగల్ పాలకులకు, భారత సమాజంతో ఉన్న అవినాభావ సంబంధం తెలుస్తుంది. కాని ఇప్పటి పాలకులు ఈ సంబంధాన్ని తెంచేయాలని చూస్తున్నారు.

చరిత్ర పరిశోధకులు, ప్రొఫెసర్లు ముగల్ సామ్రాజ్యాన్ని ఒక రాజకీయ సామ్రాజ్యంగా మాత్రమే చూడరు. ఒక సాంస్కృతిక వారసత్వంగా కూడా చూస్తారు. సాంస్కృతికంగా ముగల్ పాలకులు వేసిన ప్రభావాలను వివరించే పాఠ్యాంశం బహుశా భవిష్యత్తులో పిల్లలకు ఏదీ ఉండదు. నిజానికి చరిత్ర గతంలో ఏం జరిగిందో చెబుతుంది. ఇప్పుడు చరిత్ర కూడా హిందూ ముస్లిం అయిపోయింది. మధ్యయుగాల్లో భారత ఆర్థిక వ్యవస్థను ముగల్ పాలకులు గొప్పగా అభివృద్ధి చేశారని, భారత కళలు, సంస్కృతి వారసత్వాలపై గొప్ప ప్రభావం వేశారని ఒప్పుకోడానికి ప్రస్తుత పాలకులు సిద్ధంగా లేరు. అందుకే ఈ మార్పులు. ముగల్ చరిత్ర ఇప్పుడు ఔట్ ఆఫ్ సిలబస్.

అలాగే ఇప్పుడు బాబరీ మస్జిద్ పేరును సిలబస్ నుంచి తొలగించారు. అల్లర్లు హింసాకాండల గురించి సిలబస్‌లో తొలగించారు.

ఔట్ ఆఫ్ సిలబస్ అయినంత మాత్రాన ఔట్ ఆఫ్ టాక్ అయిపోతుందా? ప్రపంచంలో వివిధ దేశాల్లో దక్షిణాసియా చరిత్ర సిలబస్‌లో ముగల్ పాలకులు ఔట్ ఆఫ్ సిలబస్ అయిపోతారా? ప్రపంచంలోని వివిధ దేశాల్లో బాబరీ మస్జిదు సంఘటనల పరంపరను అక్కడి పిల్లలు చదువుకోరా? ఈ కొత్త సిలబస్‌ను ప్రపంచంలో వివిధ దేశాలు దక్షిణాసియా చరిత్రగా ఒప్పుకుంటాయా?

ఎవరు ఇది చరిత్రగా ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా. చరిత్ర పాఠాల్లో ముగల్ పాలకులను ఔట్ ఆఫ్ సిలబస్ చేయడం హిందూత్వ సాధించిన విజయంగా ఒప్పుకోడానికి సిద్ధంగా ఉన్న వాళ్ళ ఓట్లు తమకే లభిస్తాయని, రానున్న ఎన్నికల్లో ఓట్ల వాన కురిపించే చర్యలు ఇవేనని నమ్మే నేతలున్నారు. అలాంటి నేతలకు ఈ ఎన్నికల్లో ఒక గుణపాఠాన్ని ఓటర్లు చెప్పారు. అయినా మళ్ళీ చరిత్రలో జోక్యం చేసుకుంటూ కొన్ని సంఘటనలను మార్చేయడం ద్వారా చరిత్రను మార్చేసి ఏదో సాధించాలను కుంటున్నవారు ఏం సాధించగలరో భవిష్యత్తు మాత్రమే చెప్పగలదు


యువతరానికి
విప్లవనాదం
చేతనవాదం

సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

ఒక వారం చదవండి
ప్రతి వారం చదువుతారు !

చందా వివరాలు

| | |
|---|---|
| విడిప్రతి | ₹ 15 |
| ఆరు మాసాల చందా | ₹ 375 |
| సాలుసరి చందా | ₹ 750 |

ఆన్‌లైన్ ద్వారా పైకం చెల్లించి
గీటురాయి వారపత్రికను
తెప్పించుకోవచ్చు.

బ్యాంక్ అకౌంట్ వివరాలు
GEETURAI WEEKLY
Central Bank of India,
Noor Khan Bazar Branch, Hyderabad
A/c. No. 1042789768
IFSC Code. CBIN0282407

లేదా

పైకాన్ని యం.ఓ. లేక డి.డి. ద్వారా కూడా
పంపవచ్చు. డి.డి ద్వారా పంపదలిస్తే
డి.డి.ని 'Geeturai Weekly'
పేర మాత్రమే తీయాలి.

GEETURAI WEEKLY
SANDESHA BHAVANAM, LAKKADKOT,
CHATTA BAZAR, HYDERABAD - 500 002.
Phone: 24564583, 24576237
E-mail: geeturaiweekly@gmail.com

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

**తఫ్‌హీముల్ ఖుర్ఆన్: మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది** **ఖుర్ఆన్ అవగాహనం: ఎస్.ఎమ్. మలిక్**

**89 ఆయత్‌లు**

# 43. అజ్ జుఖ్రుఫ్

31-32 వారంటారు, ఈ ఖుర్ఆన్ రెండు నగరాల పెద్ద మనుషులలో ఎవరికైనా ఎందుకు అవతరించ లేదు?[30] అని. నీ ప్రభువు కారుణ్యాన్ని పంచేవారు ఈ జనులా ఏమిటీ? ప్రపంచ జీవితంలో వారి మనుగడ సాగడానికి ఒనరులనయితే మేము వీరి మధ్యన పంచిపెట్టాము. వీరిలో కొందరికి మేము మరికొందరిపైన ఎన్నో రెట్ల ఆధిక్యతనిచ్చాము, వీరు ఒకరి ద్వారా మరొకరు సేవలు పొందాలని.[31] మరి నీ ప్రభువు కారుణ్యం, (వీరి ధనవంతులు) ప్రోగుచేసుకుంటున్న సంపదలకన్నా ఎంతో అధికంగా విలువయినది.

30. 'రెండు నగరాలు' అంటే మక్కా, తాయిఫ్ నగరాలని ఉద్దేశ్యం. తిరస్కారులు చెప్పేదేమిటంటే, నిజంగానే దేవుడు ఎవరి నయినా ప్రవక్తగా పంపదలచుకుంటే, అతను తన గ్రంథాన్ని అవతరింపచేయాలనీ కోరుకుంటే మా ఈ పెద్ద నగరాలలోని ఎవరో ఒక పెద్ద మనిషిని ఈ ఉద్దేశ్యంతో ఎన్నుకునేవాడు. దైవ సందేశహరునిగా చేయడానికి అల్లాహ్‌కు దొరికిన వ్యక్తి కూడా ఎవరు? అనాథగా పుట్టినవాడు, అతని వాటాలో ఏ మీరాసీ ప్రాప్తం కాలేదు. అతను మేకల్ని మేపుకుని యవ్వనం గడిపాడు, ఇప్పుడు జీవిక సాగిస్తున్నది సయితం భార్య సొత్తుతో వ్యాపారం చేసి మాత్రమే. అతను ఏ తెగకూ నాయకుడు కాడు, వంశావళికీ పెద్ద కాడు. మక్కాలో వలీద్ బిన్ ముగీరా, ఉతబా బిన్ రబీఅ వంటి పేరుగన్న నాయకులే కరవయ్యారా? తాయిఫ్‌లో ఉర్వా బిన్ మస్ఊద్, హబీబ్ బిన్ అమ్ర్, కినాన బిన్ అబ్దు అమ్ర్, ఇబ్ను అబ్దుయాలీల్ వంటి శ్రీమంతులు లేకపోయారా? ఇదీ వారి వాదన. అసలు మానవుడు కూడా దైవసందేశహరుడు కాగలడన్న విషయాన్నే వారు మొదట అంగీకరించడానికి సిద్ధంగా లేరు. కాని దివ్య ఖుర్ఆన్‌లో ఒకదాని తరువాత మరొకటి అనేక నిదర్శ నాల ద్వారా, ఆధారాల ద్వారా వారి ఈ ఆలోచనలోని అసమంజస తను గట్టిగా రద్దు పరచిన తరువాత, లోగడ సదా మానవులే దైవ సందేశహరులుగా వచ్చేవారని, మానవుల మార్గదర్శకత్వానికి మానవుడే ప్రవక్త కాగలడని, మానవేతర వ్యక్తిత్వం కాదని, ప్రపంచంలో వచ్చిన దైవ సందేశహరులెవరయినా అకస్మాత్తుగా ఆకాశం నుంచి ఊడిపడలేదు, వారున్నూ ఈ మానవుల బస్తీలలోనే పుట్టేవారని, బజారుల్లో తిరిగేవారని, పిల్లాజెల్లా గలవారని అన్నపానీయాలకు అతీతులు కారని చెప్పినప్పుడు (చూడండి అన్ నహ్ల్: 43, బనీ ఇస్రాయీల్ : 94, 95, యూసుఫ్:109; అల్ ఫుర్కాన్ : 7, 20, అల్ అన్బియా : 7, 8, అర్ రాద్: 38) వారు ఈ రెండవ ఎత్తువేశారు. సరే మానవులే ప్రవక్తలు కాని వ్వండి, అయితే వారెవరయినా పెద్ద మనుషులే కాగలగాలి. ధనం గలవాడు, పలుకుబడి గలవాడు, బాగా పెద్ద ముఠా తన వెంట గలవాడు, జనుల్లో తన హోతు బరీతనం నిలబెట్టుకున్నవాడు కాగలగాలి. మరి ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఈ స్థానానికి తగిన వారెలా కాగలరు? అని వాదించారు.

31. ఇది వారి అభ్యంతరానికి సమాధానం. ఇందులో కొన్ని క్లుప్తమయిన పదాలలో అనేక ముఖ్యమయిన విషయాలు సెలవీయడం జరిగింది:

మొదటిమాట, నీ ప్రభువు కారుణ్యం పంచిపెట్టడం వీరికి అప్పగించబడిందా? అల్లాహ్ తన కారుణ్యాన్ని ఎవరికి అనుగ్రహించాలి, ఎవరికి అనుగ్రహించరాదు అన్న విషయం తేల్చవలసింది వీరి బాధ్యతేనా? (ఇక్కడ ప్రభువు కారుణ్యం అంటే సర్వసాధారణ కారుణ్యం అన్నమాట. అందులో నుంచి ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ప్రాప్తమవుతూనే ఉంటుంది).

రెండవమాట, దైవదౌత్యమయితే చాలా పెద్ద విషయం, ప్రపంచంలో జీవితంగడిపే సాధారణ సాధనాల పంపిణి సయితం మేము మా అధీనంలోనే ఉంచుకున్నాము, మరొక రెవరికీ అప్పజెప్పలేదు. మేము ఒకరిని అందమయినవారుగా మరొకరిని కురూపిగా చేశాము, ఒకరి కంఠం మధురమయిం దిగా చేస్తే మరొకరిది కర్ణకఠోరంగా చేశాము. ఒకరిని మహా కాయునిగా చేస్తే మరొకరిని బలహీనునిగా, ఒకరిని తెలివయిన వానిగా చేస్తే మరొకరిని మందబుద్ధిగా చేశాము. ఒకరికి చాలా బలమయిన జ్ఞాపకశక్తి ప్రసాదిస్తే మరొకరిని మతిమరుపునకు గురిచేశాము.

**(31వ పాదసూచిక మిగతా వచ్చే సంచికలో)**

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు అల్లాహ్ పేరుతో

# సహీహ్ బుఖారీ (5వ సంపుటం)

ఉర్దూ అనువాదం: అల్లామా వహీదుజ్జమాఁ (ర.అలై)
తెలుగు అనువాదం : ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

كِتَابُ فَضَائِلِ أَصْحَابِ النَّبِيِّ ﷺ

3. ప్రవక్త ప్రియ సహచరుల (రజిఅల్లాహు అన్హుమ్) గొప్పదనం

## మహనీయ ఉమర్(రజి) మనో నేత్రం

**495)** హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(రజి) వివరించారు: మహనీయ ఉమర్(రజి) ఎప్పుడు ఏ వ్యవహారం లోనయినా, 'దీని గురించి నేనిలా భావిస్తున్నాను' అని చెబితే, అది ఆయన అభిప్రాయపడినట్లుగానే జరిగేది. ఒక రోజు ఆయన కూర్చుని ఉండగా, ఆయన సమీపం నుంచి ఒక అందమైన వ్యక్తి సాగిపోయాడు. ఆ వ్యక్తి గురించి ఆయన తన అభిప్రాయం వ్యక్తపరుస్తూ, 'ఇతను ఇప్పటికీ తన అజ్ఞాన కాలపు మత ధర్మంపై స్థిరంగా ఉన్నాడు. అజ్ఞాన కాలంలో ఇతగాడు తన జాతి వారి జ్యోతిష్యుడుగా ఉండేవాడు. లేదంటే నా అభిప్రాయం తప్పయినా అయి ఉండాలి. అతన్ని నా దగ్గరకు పిలుచుకుని రండి' అని చెప్పారు. ఆ వ్యక్తి వచ్చాక, అతని ముందు కూడా ఆయన ఇందాక చెప్పిన మాటల్నే మళ్ళీ చెప్పారు. దానికి అతను, 'ఈ రోజు నాకు ఎదురైనటు వంటి సమస్య మరే ముస్లింకు కూడా ఎదురైనట్టు నేను చూడలేదు' అన్నాడు. దానికి ఉమర్(రజి), 'కథలు చెప్పకు. నేను అడిగిన దానికి సూటిగా సమాధానం చెప్పు' అని గద్దించారు. అప్పుడతను, 'నేను అజ్ఞాన కాలంలో నా జాతి వారి జ్యోతిష్యునిగా ఉండేవాణ్ణి' అని ఒప్పుకున్నాడు. 'అలాగైతే నీ దగ్గరకు వచ్చే ఆడ దెయ్యం చెప్పే విషయాలలో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటో చెప్పు'[1] అని ఉమర్(రజి) నిలదీసి అడిగినప్పుడు, ఆ వ్యక్తి ఇలా వివరించాడు: 'ఒకరోజు నేను బజారులో ఉండగా ఒక దెయ్యం నా దగ్గరకు వచ్చింది. అది కలవరానికి లోనై ఉండటం నేను గమనించాను. అది ఇలా చెప్పింది: 'జిన్నుల పరిస్థితి ఎలా ఉందో నీకు తెలియదా! ఆకాశ సమాచారాలు రాబట్టే పని నుండి వాటిని ఆపటం జరిగినప్పటి నుండీ అవి భీతి చెందాయి. నిరాశతో ఒంటెల తొట్లకు అతుక్కుపోయాయి'. అది విని, 'నీవు చెప్పింది నిజం' అని ధ్రువీకరించారు ఉమర్. ఆయన ఇంకా ఇలా అన్నారు: 'ఒకరోజు నేను కూడా ఆ రోజుల్లో విగ్రహాల దగ్గర పడుకుని ఉండగా, ఒక వ్యక్తి ఒక ఆవు దూడను తెచ్చి, విగ్రహం పేర దానిని జిబహ్ చేశాడు. అప్పుడు దాని లోపలి నుండి బిగ్గరగా శబ్దం వినిపించింది. అలాంటి అరుపును నేను ఎన్నడూ వినలేదు. అది ఇలా అంది: 'ఓయీ విరోధి! ఒక విషయం చెబుతాను. దానివల్ల నీవు కృతార్థుడవు కావచ్చు. సంస్కారవంతుడైన ఒక వ్యక్తి లా ఇలాహ ఇల్లల్లాహ్ అని అంటున్నాడు.' ఇది వినగానే అక్కడున్న వారంతా తేరుకుని అక్కడినుంచి నిష్క్రమించారు. నేను మాత్రం అక్కడి నుండి వెళ్ళకూడదని, ఆ తరువాత ఏం జరుగుతుందో చూడాలని నిశ్చయించు కున్నాను. మళ్ళీ అదే ధ్వని...'ఓయీ విరోధి! నీకొక విషయం చెబుతాను. తద్వారా నీవు కృతార్థుడవు కాగలవు. మర్యాదస్తుడైన ఒక వ్యక్తి లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటున్నాడు'. నేను లేచి నిలబడ్డాను. కొన్ని క్షణాల తర్వాత జనులు చెప్పుకో సాగారు– 'ఆయన ముహమ్మద్–(సఅసమ్), దేవుని సత్యవంతుడైన ప్రవక్త.'

495-1. హజ్రత్ ఉమర్ (రజి) తన దూరదృష్టి, మనోనేత్రం ఆధారంగా ఆ వ్యక్తి గురించి అలా ఊహించగలిగారు. అబూ అమ్ర్ ఇలా అన్నారు: ఆ వ్యక్తి ఇస్లామ్‌కు పూర్వం- అజ్ఞానకాలంలో- జోస్యం చెప్పేవాడు. హజ్రత్ ఉమర్(రజి) వేళాకోళానికి అతనితో, 'ఓ సవాద్! నీ జోస్యం ఇప్పుడేమయింది?' అని అడిగారు. దానికి ఆ వ్యక్తి కోపంతో, 'ఉమర్! మనం లోగడ ఉన్న స్థితి (అంటే కుఫ్ర్ స్థితి) జ్యోతిష్యం కన్నా హీన మయినది. ఇక నేను పశ్చాత్తాపపడిన దానిని గుర్తుచేసి, నన్ను ఉడికి స్తున్నారా? అల్లాహ్ దానిని క్షమించి వేశాడని నేనాశిస్తున్నాను' అన్నాడు.

కథ

- షహనాజ్ బేగం, అనంతపురం



# తల్లిదండ్రుల సత్ప్రవర్తనే పిల్లలకు మార్గదర్శకం

**అఫ్సర్** తన తండ్రి నుంచి దూరంగా ఉంటున్నాడని తెలిసింది. అతని తండ్రి ఫైరోజ్ సాబ్ అదే నగరంలో ఓ చిన్న గదిలో నివాసం ఉంటున్నాడట. అఫ్సర్ గానీ, అతని తోడబుట్టిన వాళ్ళు గానీ అక్కడ తొంగిచూడరట.

తనకు వచ్చే కొద్దిపాటి పెన్షన్‌లోనూ, వాళ్ళూ వీళ్ళూ ఇచ్చే దానధర్మాలతోను ఒంటరిగా తనే వండుకుని తింటున్నాడట. ఒంట్లో బాగాలేక చేతకాని రోజుల్లో పస్తులతో పడుకుంటాడట. రోజుల కొద్దీ మంచాన పడినా ఎవరూ పట్టించుకోరట.

చుట్టుపక్కల వారి దయా దాక్షిణ్యాలతో బ్రతుకు వెళ్ళదీస్తున్నాడట. ఆయన ఎదుర్కొంటున్న దయనీయమైన పరిస్థితిని తెలుసుకుని చలించిపోయాను.

అఫ్సర్‌కు బాగా బుద్ధి చెప్పాలనిపించింది. తండ్రిని ఈ స్థితిలో వదిలి ఉండటానికి అతనికి మనసెలా ఒప్పుకుందో?

ఇంట్లో ఆడవాళ్ళ మాటలు విని అలా తయారయ్యాడా? కానీ అతని భార్య చాలా గుణవంతురాలని, దైవభీతి గలదని విన్నాను.

అయితే అతనిలా బాధ్యతారాహిత్యంగా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు?

అఫ్సర్ నాకు మంచి మిత్రుడు. నాతోపాటే చదువుకున్నాడు. బుద్ధివంతుడు, వివేకవంతుడు, స్నేహశీలి. బాధ్యతలను ఎరిగిన మనిషి.

ఎందుకోగానీ మొదట్నుంచి అతనికి తన తండ్రి పొడ గిట్టేది కాదు. ఎప్పుడూ ద్వేషిస్తూ ఉండేవాడు. తన చదువును పూర్తి చేసుకుని తన ఉపాధిని వెదుక్కుంటూ దూర ప్రదేశాలకు వెళ్ళిపోయాడు.

అతని తల్లి చనిపోయి చాలాకాలం అయింది. తల్లి ఉన్నప్పుడు అప్పుడప్పుడు వచ్చి తల్లితో కొన్ని రోజులు గడిపి వెళ్ళేవాడు. ఇప్పుడయితే ఈ ప్రదేశానికి రావటమే మానేశాడు.

అతని తండ్రి ఏకాకిలా మిగిలిపోయాడు. అఫ్సర్‌కు అతని తండ్రి పట్ల బాధ్యతను గుర్తు చేసి అతనిలో ఎలా పరివర్తన కలిగించాలో అర్థం కాలేదు. సమయం కోసం వేచి చూస్తున్నాను.

ఎట్టకేలకు నాకు ఆ అవకాశం లభించింది. అతను పని చేస్తున్న చోట కాంట్రాక్ట్ ముగియటంతో అతను తిరిగి నగరానికే చేరుకున్నాడు. ఒకరోజు ఇద్దరం ఒకచోట కలుసుకున్నాం. మొదట అదీ ఇదీ ఇతరత్రా విషయాలు మాట్లాడుకున్నాక నెమ్మదిగా అతని తండ్రి ప్రస్తావన తెచ్చాను.

తన తండ్రి పేరు ఎత్తగానే అతని మొహం కోపంతో ఎర్రబడింది. కోపావేశాలతో ఏదో చెప్పబోయి ఆగిపోయాడు. అతని పిడికిళ్ళు బిగుసుకుపోతున్నాయి.

వెంటనే అక్కణ్ణుంచి లేచి వెళ్ళిపోవడానికి ఉద్యుక్తుడయ్యాడు. నేను అతని చెయ్యి పట్టుకుని లాగుతూ బలవంతంగా అక్కడ కూర్చోబెట్టాను.

“మీ తండ్రి గారంటే  ఎందుకంత కోపం? ఆయన పట్ల అంత ద్వేషాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నావ్? మీ కోసం ఆస్తులు గట్రా పెట్టలేదనా? మీ కోసం ఏమి సంపాదించిపెట్టలేదనా? ఏమిటి మీ సమస్య?” అడిగాను మనస్తాపం చెందుతూ.

నా మాటలు విని అతను ‘ఛీ...ఛీ మేమంత నీచ స్వభావం కలిగిన వాళ్ళం కాదు. స్వార్థపరులం అంతకంటే కాదు. అయినా అతని సొమ్ము ఎవరిక్కావాలి? అతను జీవితాంతం తన సుఖం చూసు కున్నాడు తప్ప తన  భార్యాబిడ్డల్ని ఏనాడూ పట్టించుకోలేదు. నరకాన్ని చూపించాడు. అయినా మా తల్లి ఆయన ఆగడాలన్నీ సహిస్తూ భరిస్తూ మమ్మల్ని పెంచింది. కాయకష్టం చేసి చదివించింది.  ఆయనకు లేని దురలవాటు లేదు. వ్యసన పరుడు. ఒకామెతో ఏకంగా కాపురం పెట్టి రాత్రింబవళ్ళు అక్కడే ఉండేవాడు. మద్యం తాగేవాడు. ఇంటిని, వంటిని గుల్ల చేసి పారేశాడు. మా అమ్మ ఆయన పెట్టే బాధలను, కష్టాలను భరిస్తూ రోగగ్రస్తురాలై చనిపోయింది’’ అని  చెబుతూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

నేను కొంతసేపు నిశ్శబ్దంగా కూర్చుండిపోయాను. తిరిగి అతనే ‘అలాంటి వ్యక్తిని ఎలా ఆదరించమంటావు? ఆయన వల్ల చాలా దారుణమైన, దయనీయమైన పరిస్థితులను అనుభవించాము. అతనొక శాడిస్టు. మా తల్లి కన్నీరు పెట్టని రోజంటూ లేదు. మా బాల్యం హరించుకుపోయింది. మేము ఇప్పటికీ మరిచిపోలేక పోతున్నాము’ అంటూ తనలోని ఆవేదనను వెళ్లగక్కాడు.

‘సరేలే... అయిందేదో అయిపోయింది. గతాన్ని త్రవ్వుకుంటూ కూర్చుంటే ఎవరికి లాభం? ప్రస్తుతం నీ తండ్రి నడవలేని స్థితిలో ఉన్నాడు. మంచాన పడ్డాడు. ఆయనని  చూసుకోవడానికి దిక్కెవరు లేరు. అందరూ ఉండి లేనివాడయ్యాడు’ చెప్పాను నా వంతుగా.

అతని ఆవేదనను, బాధను గ్రహించలేకపోలేదు. “ఎవరు చేసిన పాపానికి వారే బాధ్యులు. అనుభవించనీ. చేసిన పాపాలకు శిక్ష అనుభవిస్తున్నాడు’ అన్నాడు కసిగా.

నేను అతని వంక చూస్తూ, ‘అఫ్సర్ మనమెవ్వరం శిక్షలు వెయ్యడానికి? అంతా  ఆ పైవాడు చూసుకుంటాడు. ఆ దైవమే కరుణామయుడు. తమ తప్పులను తెలుసుకుని మన్నించమని వేడుకుంటే మన్నించగలడు. మనం కూడా క్షమాగుణం కలిగి ఉండాలి, ఈ లోకంలో  ఎవరూ  తప్పులు చెయ్యని వారు ఉండరు కదా’ చెప్పసాగాను.

కానీ అతను ముఖం అటువైపు తిప్పుకున్నాడు.

“మనం ఇతరుల లోపాలను, తప్పులను క్షమిస్తే ఆ దైవం మన తప్పులను కూడా క్షమిస్తాడు. అలాంటిది  నీ కన్న తండ్రి చేసిన తప్పులను మన్నించలేవా? గతంలో జరిగిన విషయాలన్నింటిని మరచిపోయి వెళ్ళి నీ తండ్రిని ఆదరించు. ఆయన మరీ ఎక్కువ రోజులు బ్రతకడు. తప్పులు చెయ్యటం మానవ నైజం. ఇప్పటికే ఆయన తను చేసిన  తప్పులను తెలుసుకుని పశ్చాత్తాపంతో కుమిలిపోతుండవచ్చు. పద మీ తండ్రి దగ్గరకు వెళ్దాము. నేను చూసినట్టు ఉంటుంది”అన్నాను.

ఇంకా అతనికి బోధపడేలా ఎన్నో మంచి విషయాలను చెప్పాను.

అఫ్సర్ కళ్ళ నుంచి కన్నీళ్ళు జారిపోతున్నాయి. అతని ముఖంలో ఏ భావమూ కన్పించడంలేదు. మౌనంగా నన్ను అనుసరించాడు.

★★★

అక్కడ తండ్రి దయనీయమైన పరిస్థితిని చూసి కలవరపడ్డాడు అఫ్సర్. చాలా కాలం తరువాత తండ్రి కొడుకులు ఒకర్నొకరు చూసుకుని దుఃఖంతో ఊగిపోయారు. తరువాత తన ఇంటికి తీసుకెళ్ళాడు.

★★★

ఆ తరువాత నాలో ఎన్నో ఆలోచనలు సుడులు తిరగసాగాయి. పిల్లలు కలిగిన తరువాత, తల్లిదండ్రులు తమ ప్రవర్తనను జీవన శైలిని తగు జాగరూకతతో మార్చుకోవాలి. అంత క్రితం తమకు గల చెడు అలవాట్లను మానుకోవాలి. తల్లిదండ్రుల చెడు ప్రవర్తనను పిల్లలు అనుసరించటమో లేదా వ్యతిరేక భావనను పెంచుకోవటమో జరుగుతుంది. వారి పట్ల ద్వేషభావాన్ని పెంచు కుంటారు. వాళ్ళు పెరిగి  పెద్దవారయిన తరువాత కూడా ఆ ద్వేషభావాన్ని వీడరు. తాత్కాలిక ఆనందాల కోసం పిల్లల దృష్టిలో చులకనయి పోరాదు. పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలి.

అలాగని ఏ పాపము ఎరుగని పుణ్యాత్ములయిన తల్లిదండ్రుల పట్ల అలక్ష్యంగాను, నిర్దయగాను, కఠినంగాను ప్రవర్తించిన సంతానం లేకపోలేదు. అది వేరే విషయం.

బాధ్యతారహితులయి,  సుఖం చూసుకునే రకం వారిది. మరికొందరు ఆస్తుల కోసం పోట్లాడుతూ ఘర్షణ పడుతూ కన్నవాళ్ళకి మానసిక క్షోభ పెడుతుంటారు. కానీ ఇక్కడ కన్నవాళ్ళు కూడా పిల్లల దృష్టిలో చులకనయి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని జీవితాన్ని గడపాలి.

ఆధునిక పోకడలకు పోకుండా తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు కొంత త్యాగం కూడా చెయ్యక తప్పదు.




# గృహహింస మానవత్వానికి మచ్చ

**కజకస్తాన్**లో ఒకప్పుడు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకుడు, మాజీ ఆర్థిక మంత్రి కుండిక్ బిషింయేవ్ తన భార్య సల్తనత్ సుకెనోవాపై దాడి చేసి చనిపోయేలా కొట్టిన కేసులో న్యాయస్థానం అతనికి 24 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఈ కేసు తర్వాత కజకస్తాన్‌లో గృహహింస నిరోధక చట్టాన్ని కఠినం చేస్తూ ఏప్రిల్ 15న చట్టం చేశారు.

గృహహింస కేసులకు సంబంధించి కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదిక విమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2022 సర్వే ప్రకారం గృహహింస కేసుల జాబితాలో 50.4% తెలంగాణ రెండవ స్థానంలో ఉందని షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. 75% గృహహింస కేసులతో అస్సాం రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. ఆపై తెలంగాణ రాష్ట్రం 50.4 శాతం గృహహింస కేసులతో రెండవ స్థానంలో, 48.9%తో ఢిల్లీ మూడవ స్థానంలో నిలిచాయి.

గతంలో సుప్రీంకోర్టు గృహహింస చట్టం, అదే 498ఏ దుర్వినియోగాన్ని నివారించడానికి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఫిర్యాదు రాగానే అరెస్టు చేయరాదని, ఒక కమిటీకి ఫిర్యాదు పంపి, ఆ నివేదిక వచ్చిన తర్వాతే చర్యలు ప్రారంభించా లని చెప్పింది. ఐపిసి 498ఏ చట్టం దుర్వినియోగం గురించి చాలా కాలంగా చర్చ జరుగుతూనే ఉంది. ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 498 ఏ దుర్వినియోగం అవుతోందని ఏడు కేసుల్లో వివిధ హైకోర్టులు విచారం వ్యక్తం చేశాయి. 498ఏ సెక్షన్‌ను దుర్వినియోగం చేయడం ద్వారా మహిళలు 'లీగల్ టెర్రర్' సృష్టిస్తున్నారని కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. అంతకుముందు సుప్రీం కోర్టు కూడా ఇలాంటి పదబంధాన్ని ఉపయోగించింది. భార్యా బాధిత సంఘాలు ఈ విషయమై విమర్శలు సంధిస్తూనే ఉన్నాయి. మరోవైపు స్త్రీవాదులు ఈ చట్టాన్ని సమర్థిస్తూ మాట్లాడుతూనే ఉన్నారు.

నిజం చెప్పాలంటే ఐపిసి 498ఏ కోరలు పీకే కార్యక్రమం ఎప్పటి నుంచో మొదలైంది. నెమ్మదిగా కొనసాగుతోంది. తప్పుడు కేసులు

వేస్తున్నారని, మనోవర్తి పెద్దమొత్తంలో రాబట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఇలా రకరకాల ఆరోపణలు చాలా వినిపిస్తున్నాయి. ఈ సెక్షను కింద కేసుల్లో శిక్షలుపడిన శాతం చాలా తక్కువ. కాబట్టి ఈ కేసులు చాలా వరకు తప్పుడు కేసులే అని తీర్మానించే వారు కూడా ఉన్నారు. కాని పరిశోధనాధికారులు తగిన శ్రద్ధ చూపకపోతే, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తగిన శ్రద్ధ చూపకపోతే కోర్టుల్లో శిక్షలు పడే అవకాశాలు కూడా ఉండవు కదా. కాబట్టి శిక్షలు పడిన శాతం తక్కువైనంత మాత్రాన కేసులన్నీ తప్పుడు కేసులే అనడం కూడా సరికాదు. అలా అని ఈ చట్టం దుర్వినియోగం కాలేదని కూడా చెప్పలేం. భర్తను, అత్తమామలను వేధించడానికి కేసులు వేసిన వారు కూడా ఉండొచ్చు. ఆ మాట కొస్తే దేశంలో దుర్వినియోగం కాని చట్టమంటూ ఏదన్నా ఉందా? రెవిన్యూ చట్టాలు దుర్వినియోగం కావడం లేదా? దుర్వి నియోగమవుతున్న చట్టాలు చాలానే ఉన్నాయి. కాని ప్రతి చట్టం విషయంలో ఇలాంటి చర్చ జరగడం లేదు.

విచిత్రమేమంటే, 498ఏ చట్టం చాలా కఠినంగా ఉన్న రోజుల్లోను భార్యని చావబాదేవాళ్ళు తమ పని కొనసాగించారు. చట్టం ఎంతవరకు ఆ దుర్మార్గాలను అడ్డుకుందో లెక్కలు తీసి చెప్పే వాళ్ళు ఎవరూ లేరు. కేవలం చట్టం చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం అవుతుందంటే అంతకన్నా హస్యాస్పదం మరేదీ ఉండదు. ముఖ్యంగా ఇలాంటి సమస్యల్లో సామాజిక ఆలోచనా సరళి మారవలసిన అవసరం ఉంది.

పెండ్లాం బెల్లాం తల్లి దయ్యం, పెండ్లాం బెల్లం ముక్క తల్లి మట్టిగడ్డ లాంటి సామెతలు మనకున్నాయి. ఆలి వైపు వారు ఆత్మబంధువులైరి, తల్లి వైపువారు తగిన పాటి, తండ్రి వైపు వారు దాయాదులైరయా వగైరా పద్యాలు కూడా చాలా మంది చదివి ఉంటారు. ఇవన్నీ చూస్తే, పెండ్లి తర్వాత మగవాడు భార్యకు దాసోహం అయిపోతాడన్న ఒక భావన కలిగేలా ఉన్నాయి. అది నిజమా?

అది నిజం కాదన్న సంగతి ప్రతిరోజు మనకు కనబడుతూనే ఉంటుంది. భార్యను కొట్టడం అనే అనాగరికమైన చర్య చాలా మామూలు విషయం. వేధింపులు, సతాయింపులు సమాజంలో నిత్యం చూస్తూనే ఉన్నాం. అంటే చెప్పుకోడానికి, జోకులేసుకోడానికి మాత్రమే పెండ్లాం బెల్లం అంటున్నారు కాని నిజానికి పెండ్లాం అంటే స్వంత ఆస్తి ఇష్టమొచ్చినట్లు వాడుకోవచ్చన్న భావనే బలంగా ఉంది.

తల్లి ప్రేమ గురించి సెంటిమెంటల్‌గా చెప్పే మాటలు మనం చాలా వింటాం. మాతృదేవోభవ వగైరా ఉపదేశాలు కూడా వింటాం. పతియే ప్రత్యక్ష దైవం వంటి మాటలు కూడా వింటాం. కాని అలాంటి మాటలే భార్య గురించి ఎందుకు వినడం లేదు? ఎందుకు చెప్పుకోవడం లేదు? సామాజిక ఆలోచనాసరళిలో మార్పు రావాలంటే ఇలాంటి మాటలను వెదికి వాటిని ప్రచారంలో పెట్టాలి.

అలాంటి ప్రయత్నమే క్రింది మాటలు.

ప్రపంచంలో మొట్టమొదటి మానవ సంబంధం కేవలం ఆలుమగల సంబంధం మాత్రమే. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, కొడుకులు, కూతుళ్ళు... ఈ సంబంధాలన్నీ తర్వాత వచ్చిన సంబంధాలే. అన్నింటికన్నా ముందు, ప్రప్రథమ మానవ సంబంధం. అనుబంధం భార్యభర్తలదే. మూడు ప్రధాన మతాలు ఈ విషయాన్ని ఒప్పుకుంటాయి. ఎలాగంటే, ఈ మూడు మతాలూ ఆదమ్ తొలిమానవుడిగా భావిస్తాయి. ధార్మిక గ్రంథాలు చెప్పే మానవ సృష్టి క్రమంలో తొలి మానవుడు సుదీర్ఘకాలం నిరీక్షించిన తర్వాత మాత్రమే లభించిన అపురూప వరం భార్య. ఈ వాస్తవాన్ని ఎందుకు మనం ప్రచారం చేయలేకపోతున్నాం. భార్య ఒక అపురూపమైన వరం అన్న వాస్తవాన్ని భర్తలకు అర్థమయ్యేలా ఎందుకు చెప్పలేకపోతున్నాం.

ఖుర్‌ఆన్‌లో రూమ్ అధ్యాయంలో ఆసక్తికరమైన వాక్యాలున్నాయి. దేవుడు మనిషిని మట్టితో సృష్టించాడని చెప్పిన వెంటనే తర్వాతి వాక్యంలో మాటలు గమనించదగినవి. ‘‘ఆయన సూచనలలో మరొకటి ఏమంటే, ఆయన మీ కొరకు భార్యలను మీ జాతి నుంచే సృష్టించాడు. మీరు వారి వద్ద శాంతిని పొందడానికి, మీ మధ్య ప్రేమనూ, కారుణ్యాన్ని సృజించాడు. నిశ్చయంగా ఆలోచనాపరులకు ఇందులో ఎన్నో సూచనలున్నాయి’’

ఈ వాక్యంలో గమనించవలసిన విషయమేమంటే, భార్యాభర్తల సంబంధాన్ని దేవుడు తన సూచనగా చెప్పడం. మొత్తం ఖుర్‌ఆన్ గ్రంథంలో మరో బాంధవ్యాన్ని దేన్ని కూడా దేవుడు తన సూచనగా చెప్పలేదు. తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించాలన్న వాక్యాలున్నాయి. తల్లిదండ్రులను గౌరవించాలని ఉపదేశాలున్నాయి. కాని తన సూచనగా ఒక బాంధవ్యాన్ని గుర్తించడం అన్నది లేదు. కేవలం భార్యాభర్తల సంబంధం తప్ప. పై వాక్యంలో మీ జాతి నుంచే భార్యలను సృష్టించడం అన్నది ఇస్లామీయ గ్రంథాల అవగాహన లేనివారికి కాస్త విచిత్రంగా కనిపించవచ్చు. కాని అక్కడ ఆ వాక్యానికి అర్థం మానవ జాతిలోని పురుషులకు, మానవజాతికి చెందిన స్త్రీనే జంటగా చేశామన్నది. దేవుడు తలచుకుంటే మరో

ప్రాణిని నీ జంటగా చేయగలిగే ఉండేవాడే అని చెప్పడం. ఈ బాంధవ్యంలో మూడు ముఖ్యమైన విషయాలను ప్రస్తావించాడు. ఒకటి శాంతిని పొందడం. రెండు ప్రేమ, మూడు కారుణ్యం. శాంతి అన్న పదం అనువాదంలో వాడారు కాని అసలు పదం సుకూనత్ అంటే ఒక ప్రశాంతచిత్తం, ఎలాంటి అలజడి లేని హాయి. కేవలం భార్యాభర్తల సంబంధంలోనే అది లభిస్తుందని చెబుతూ, ప్రేమ, కరుణ అనే రెండు పదాలను వరుసగా ఉపయోగించడానికి కారణాలు కొందరు వ్యాఖ్యాతలు వివరించారు. పెళ్ళయిన కొత్తలో, వయసులో ఉన్నప్పుడు ఆలుమగల మధ్య లైంగిక సంబంధం వారి మధ్య బలమైన ప్రేమకు పరాకాష్ఠగా అవుతుందని, వయసు మళ్ళిన తర్వాత శరీరం శక్తులుడిగిన తర్వాత కూడా ఈ ప్రేమ ఒకరి పట్ల మరొకరు కరుణాపూరితంగా వ్యవహరించేలా చేస్తుందని వివరించారు.

ఈ బాంధవ్యంలోని ఈ గొప్పదనాన్ని ఇప్పుడు వివరణాత్మకంగా ఎందుకు ప్రచారం చేయడం లేదు? ఇదేదో పవిత్రసంబంధం కాదు. ఇది ప్రేమ కారుణ్యాల సంబంధం. ఇక్కడ ప్రేమ అన్నది ఏదో అలౌకికమైన ప్రేమ కాదు. ఇది మనిషి సహజమైన లైంగిక ఆకర్షణ వల్ల జనించిన ప్రేమ, ఆ ప్రేమే తర్వాత ఒకరి పట్ల మరొకరిలో కరుణార్ద్రమైన భావనగా మారుతుంది. భార్యాభర్తల సంబంధం పవిత్రబంధం అంటూ ఆచరణకు సాధ్యం కాని దైవత్వమూ దానికి కల్పించనవసరం లేదు. ఇది మానవీయమైన సంబంధం. మనుషుల మాదిరిగా కలిసి ఉండవలసిన బాంధవ్యం. ప్రేమకరుణల సంబంధం. దాని గురించి గొప్పగా చెప్పుకోవాలి.

పైన చెప్పిన ఖుర్‌ఆన్ అధ్యాయంలో దేవుడు తన సృష్టిలో తన ఉనికికి సంబంధించిన సూచనలను తెలియజేశాడు. రాత్రిపగలు, భాషలు, యాసలు, శరీరవర్ణాలు, భూమ్యాకాశాలు, మెరుపులు, వర్షం కురిసి నేలపై పచ్చిక ప్రాణం పోసుకోవడం వీటన్నింటిని ప్రస్తావిస్తూ, అదే వరుసలో భార్యాభర్తల సంబంధాన్ని ప్రస్తావించాడన్నది గమనించాలి. తన ఉనికిని గుర్తించే సూచనల్లో భార్యాభర్తల సంబంధం, అందులోని ప్రేమ, కరుణ, వీటన్నింటిని స్వయంగా దేవుడే ప్రస్తావిస్తుంటే మతానుయాయులు దానికి ఎంతగా నిబద్ధులు కావాలి.

భార్య తనతో బాగుంటే తాను కూడా భార్యతో చక్కగా వ్యవహరించడంలో సామరస్యం ఏముంది? ఇమామ్ గజాలీ చెప్పిన ఒక మాట ఈ సందర్భంగా గమనించదగింది. తలబిరుసు, అవిధేయత, తిరస్కారంతో వ్యవహరించే భార్య పట్ల సహనం, ఓర్పు ప్రదర్శించిన భర్త ప్రళయదినాన నోవా, లూత్ ప్రవక్తలతో పాటు ఉంటాడని చెప్పారాయన. అలాగే దుర్మార్గం, తలబిరుసు, తిరస్కారంతో వ్యవహరించే భర్త పట్ల సహనం చూపిన భార్య హజ్రత్ ఆసియా (ఫారో భార్య)తో పాటు ఉంటుందని చెప్పారు. ఈ మాటల అంతరార్థం భార్యాభర్తలు ఒకరి పట్ల ఒకరు సహనం, ఓర్పు కలిగి ఉండాలన్నది.  ఒకరి మాటతీరు, వ్యవహారశైలి నచ్చకపోయినా సర్దుకుపోవాలన్నది. కేవలం భార్యకు మాత్రమే బోధించలేదు. భర్తకు కూడా బోధించడం జరిగింది. నిజానికి భర్తకే ముందు చెప్పడం జరిగింది. తర్వాత భార్యను కూడా ఈ బోధనలో కలిపారు.

మనం ముందు చెప్పుకున్నట్లు ధార్మికంగా ఆలోచిస్తే ప్రపంచంలో మొట్టమొదటి బాంధవ్యం ఆలుమగల సంబంధం. అలాగే చిట్టచివరి వరకు నిలబడే బాంధవ్యం కూడా ఇదే. ఖుర్‌ఆన్ ఈ విషయంలో స్పష్టంగా పుణ్యాత్ములైన భార్యాభర్తల జంటను అలాగే స్వర్గంలో కొనసాగిస్తారని ప్రకటించింది. అంటే ఇదొక్కటే శాశ్వతమైన సంబంధం. మరో విషయమేమంటే, ప్రవక్త ముహమ్మద్ హదీసు ప్రకారం ఆదమ్‌ను సృష్టించిన తర్వాత దేవుడు ఆయనకు జంటగా హవ్వాను ఆదమ్ ఎడమ పక్కటెముకతో సృష్టించాడని చెప్పారు. ఈ హదీసుకు వ్యాఖ్యాతలు వివరణ ఇస్తూ, స్త్రీ స్థానం హృదయానికి దగ్గరగా ఉందని, అందువల్లనే ఎడమ పక్కటెముకతో సృష్టించాడని అన్నారు. ఈ సందర్భంగా గమనించవలసిన మరో విషయం ఏమంటే ప్రవక్త ముహమ్మద్ చెప్పిన మరో హదీసు ప్రకారం "స్త్రీల పట్ల కరుణతో వ్యవహరించండి. స్త్రీ పక్కటెముకతో చేయబడింది. పక్కటెముక వంకరగా ఉంటుంది. దాన్ని తిన్నగా చేయాలని ప్రయత్నిస్తే విరిగిపోతుంది. అలాగే ఉంచితే వంకరగానే ఉంటుంది. కాబట్టి కరుణతో వ్యవహరించండి." ఈ మాటలకు వివరణ ఇస్తూ వ్యాఖ్యాతలు చెప్పిన మాటలు గమనించాలి. భర్త అనుకున్నట్లు భార్య ఉండడం, అలాగే వ్యవహరించడం కూడా జరక్కపోవచ్చు. ఆమె తన ఇష్టం వచ్చినట్లే ఉంటుంది. ఆమె మాటలు ఒక్కోసారి అతన్ని బాధించనూ వచ్చు. ఈ హదీసు కేవలం భర్తలను మాత్రమే


వ్యక్తి సంస్కార, సంఘ నిర్మాణ
నైతిక పథకం
సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

ఉద్దేశించింది కాదు, తండ్రి, అన్న, తమ్ముడు, మామ వగైరా బంధువులైన పురుషులందరినీ ఉద్దేశించినది. కాబట్టి స్త్రీ మాటలు, చేతలు ఏవైనా బాధించినా ఆమెను సరిచేయాలని ప్రయత్నించి విరిచేయకండి అని చెప్పడం జరిగింది.

మరో హదీసు ప్రకారం ప్రవక్త ముహమ్మద్ ఒకసారి మాట్లాడుతూ "భార్య పట్ల ఉత్తమంగా వ్యవహరించేవాడే మీలో ఉత్తముడు" అన్నారు. ఈ మాటలు ముస్లిములెందరు పాటిస్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రవక్త ముహమ్మద్ తమకు ఆదర్శమని ప్రకటించుకునే ప్రతి ముస్లిమ్ గమనించ వలసిన వాస్తవమేమంటే, ప్రవక్త ఇంటిపనుల్లో సహాయ పడేవారు, పిండి కలిపేవారు, తన దుస్తులకు తానే కుట్లు వేసుకునేవారు, తన చేతులతో భార్యకు తినిపించేవారు, భార్యతో పరుగు పందెం వేసేవారు. ఎంతమంది నేడు ఇంటిపనుల్లో సహాయ పడుతు న్నారు? ఎంతమంది భార్యకు మానసికోల్లాసం కలిగేలా బయట తీసుకెళ్ళడం, సరదాగా పందెం వేసుకోవడం వంటివి చేస్తున్నారు. ఇంకా గట్టిగా చెప్పాలంటే ఒకే పాత్రలో నీళ్ళతో భార్యాభర్తలు కలిసి స్నానం చేసేవారు. భార్యాభర్తల మధ్య బాంధవ్యాన్ని బలపరిచే ఈ మాటలు ఎంతమంది పాటిస్తున్నారు.

పెళ్ళి చేసుకున్న తర్వాత భార్య ప్రయివసీని ఎంతమంది గుర్తిస్తున్నారు. ఉమ్మడి కుటుంబం అన్న భావన ఇస్లామ్‌లో లేదు. కాని విచిత్రమేమంటే ఇప్పుడు అదో గొప్ప నైతిక విషయమై పోయింది. ఒకరికి ఒకరు సహాయపడుతూ అందరూ కలిసిమెలిసి ఉండే ఉమ్మడి కుటుంబం మంచిదే. కాని ఇప్పుడలా ఉందా? అత్తమామల సూటిపోటి మాటలు, మరదళ్ళకు, మరుదులకు సేవలందించే మెషీన్‌లా ఇంటికొచ్చిన కోడలిని మార్చడం జరగడం లేదా? పెళ్ళయిన తర్వాత ప్రత్యేకంగా వేరే ఇంట్లో పెట్టాలన్నది ఇస్లామీయ బోధనల్లో ఉన్న విషయమే. అంత స్తోమత లేకపోతే అందరూ కలిసి ఉంటున్నప్పటికీ భార్యాభర్తలు ప్రత్యేకంగా ఒక గది, వంటిల్లు కలిగి ఉండాలి. అదీ సాధ్యం కాకపోతే కనీసం ప్రత్యేకంగా ఒక గది ఇచ్చే స్తోమత అన్నా ఉండాలి. ఆ స్తోమత కూడా లేకపోతే పెళ్ళి చేసుకోరాదు. మీలో స్తోమత ఉన్న వాళ్ళు వెంటనే వివాహం చేసుకోవాలి, స్తోమత లేనివారు ఉపవాసాలు పాటించడం ద్వారా తమ కోరికలను అదుపులో ఉంచుకోవాలని ప్రవక్త చెప్పారు. అంటే పెళ్ళి చేసుకోడానికి స్తోమత అన్నది షరతు, మగవాడికి వర్తించే షరతు. ఆ షరతుకు అనుగుణంగా ఉన్నప్పుడే పెళ్ళి చేసుకోవాలి. లేకపోతే ఉపవాసాలు పాటిస్తూ కోరికలను అదుపు చేసుకోవాలి అంతే తప్ప స్తోమత లేకపోయినా పెళ్ళి చేసుకుని ఒక అమ్మాయి గొంతు కోయడం తగిన పని కాదు.

ఎందుకంటే భార్యాభర్తల సంబంధం సమాజానికి పునాది వంటిది. సమాజంలో శాంతిశ్రేయాల చల్లని నీడ కొనసాగాలంటే ఈ సంబంధంలో సంతోషం ఉల్లాసాలు ఉండాలి. మరో హదీసులో ప్రవక్త చెప్పిన మాటలు కూడా ఇక్కడ గమనార్హమైనవి. షైతాను ప్రతిరోజు దర్బారు నిర్వహిస్తాడట. తన అనుచరులను అడుగు తాడట. ఈ రోజు మీరు సాధించింది చెప్పండని. ఒక్కో అనుచరుడు తాను ఫలానా మనిషిని ఫలానా దుర్మార్గం చేసేలా ప్రోత్సహించానని, తప్పుదారి పట్టించానని ఇలా చెబుతున్నప్పటికీ షైతానుకు సంతోషం కలుగదు. మీరంతా ఏమీ గొప్ప పని చేయలేదు అంటుంటాడు. చివరకు ఒక అనుచరుడు లేచి, దొర, నేను ఒక భార్యాభర్తల జంటలో మనస్పర్థలు పెంచి వాళ్ళు విడిపోయేలా చేశానంటాడు. ఆ వెంటనే షైతాన్ వాడిని పిలిచి చాలా గొప్ప పని చేశావు అని కావలించుకుంటాడు. అంటే మానవాళిని నాశనం చేయాలనుకునే షైతానుకు భార్యాభర్తల సంబంధం తెగిపోవడం అన్నది ఎంతో సంతోషకరమైన విషయం. ఎందుకంటే, ఈ సంబంధం తెగిపోతే సమాజం పునాదులు కదులుతుంటాయి. భవిష్యతరాల బతుకులు నాశనమవుతుం టాయి. .

చివరిగా-

"వారు (భార్యలు) మీకు దుస్తులు. మీరు వారికి దుస్తులు" (అల్ బఖర్ 187)

భార్యాభర్తల సంబంధాన్ని ఖుర్‌ఆన్ వర్ణించిన తీరిది. దుస్తులకు మనిషి శరీరానికి మధ్య స్పేస్ మరేదీ ఉండదు. అలాంటి సాన్నిహిత్యం భార్యాభర్తల మధ్య ఉండాలని, వారి మధ్య రహస్యాలు ఉండరాదని, సుఖదుఃఖాలన్నీ సమానంగా ఉండా లని, దుస్తులు శరీరాన్ని వాతావరణం నుంచి కాపాడినట్లు ఒకరినొకరు కాపాడాలని, శరీరంలో లోపాలను దుస్తులు కప్పినట్లు భార్యాభర్తలు ఒకరి లోపాలను మరొకరు కప్పిపెడుతూ ఒకరికి ఒకరుగా ఉండాలని, దుస్తులు మనిషికి అందాన్నిచ్చినట్లు ఒకరికి ఒకరు అందాన్ని ఆహ్లాదాన్ని ఇస్తూ ఉండాలన్నది దానికి భావం.

కేవలం చట్టాలు చేయడం వల్ల మార్పులు రావు. ఆలోచనా సరళిలోను మార్పులు రావాలి. చట్టం దుర్వినియోగమై పోతుందంటూ దానిని నీరుకార్చడం వల్ల కూడా ప్రయోజనం లేదు. దుర్వినియోగం కాని చట్టం అంటూ ఏదీ లేదని కూడా గుర్తించాలి.



# ఎందుకీ వివక్ష?

- సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ

లోకంలో కాకుల హంగామా అధికమయింది. వీటికి ఆకలీ ఎక్కువే. అరుపులూ ఎక్కువే. వీటి గూటిలో విధి లేక పుట్టిన కోకిల బతుకులే దుర్భరంగా తయారయ్యాయి. ఆరోగ్యమయిన దేహాన్ని వదలి పుండు మీద వాలి ఈగ గాయాన్ని కెలికినట్టు మత, రాజకీయ, ఛాందసవాదులు కొందరు అన్య మతాల పట్ల ప్రజల్లో గల అవగాహనా లేమిని ఆసరాగా చేసుకొని జనస్రవంతిలో అశాంతి, అలజడులు సృష్టిస్తున్నారు. 'మంచి చెడ్డలు- రెండే మతములు' అని తెలియని మేధా(తా)వులు కొందరు ఇస్లాం ధర్మ అద్వితీయ సౌందర్యాన్ని వదలి ఎక్కడో ఎవరో పాల్పడే దుశ్చర్యల్ని ఇస్లాం ధర్మంతో ముడి పెట్టేందుకు విఫల ప్రయత్నం చేస్తున్నారు. ఓ సారి పరదాను, ఓసారి టోపి-గడ్డాన్ని, ఓ సారి ఇస్లామీయ చట్టాలను చర్చావేదికగా మార్చుతూ ఇస్లాంను ఓ ఫోబియాగా చిత్రీకరించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్ని స్తున్నారు. వార్త అది వ్యక్తగతమైనదయినా, సామాజికమైనదయినా, భాషాపరమైనదయినా, జాతి పరమైనదయినా, అంతర్జాతీయమై నదయినా దాన్ని ఎలాగైనా ఇస్లాం వైపు, ముస్లింల వైపు మళ్ళించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. చివరికి ఏ పాపం ఎరుగని పిల్లల విషయంలో సయితం అమానుషంగా వ్యవహరించడం జరుగుతోంది. 'ముస్లింలందరూ ఉగ్రవాదులు కాకపోవచ్చు కానీ, ఉగ్రవాదులంతా ముస్లింలే' అన్న స్లో పాయిజన్‌ని సామాన్య ప్రజలకు ఇంజెక్ట్ చేయడం జరుగుతోంది. దీనికి తోడు 'కడివెడు పాలను ఒక ఉప్పు కణికపాడు చేసినట్లు' కొందరు ఛాందస వాదులు, స్వార్థపరులు, రాజకీయ వాదులు మతం ముసుగు ధరించి 'సర్వేజనా సుఖినోభవంతు' వంటి శాంతి వాతావరణాన్ని సృష్టించ గలిగే శక్తి ఉన్న ఇస్లాం అమృత కలశాన్ని హాలాహల సంద్రంలా చిత్రీకరిస్తూ కలుషిత వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఉగ్రవాదానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఏది ఏమయినా, మనం ఏ మతానికి చెందిన వారమయినా 'మనం మన మత ధర్మాన్ని గరళంగా మార్చకుండా, అమృత పానం'గా అందించ గలగాలి. అప్పుడే ప్రజల్లో సోదరభావం, సహిష్ణుతాభావం, సామరస్యం వేళ్ళూనుకుని విశ్వ శాంతికి మార్గం సుగమమం కాగలదని నమ్మగలం. ఆ నిమిత్తం వాస్తవ అవగాహనను ఈ వ్యాసం కలిగిస్తుందన్న విశ్వాసం.

## ఉగ్రవాదానికి మతమేది?

1793 నాటి ఫ్రెంచి విప్లవంలో ఉగ్రవాదం పూర్తిగా ఒక రాజ కీయ మహాస్త్రంగా ఉపయోగ పడటంతో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో నిరంకుశ అరాచక పాలకులను దించడానికి ఉగ్రవాదం పట్ల యువకులు ఆకర్షితులయ్యారంటారు. అలా, 1881లో రష్యా చక్రవర్తి అలెగ్జాండర్-2ను అక్కడున్న మరో 21 మందిని హత్య చేసిన అరాచక ప్రియులు ముస్లింలు కారు. 1901లో అమెరికా అధ్యక్షుడు మెక్ కిన్లేను మరియు ఇటలీ రాజు హంబర్ట్-1ను దారుణంగా హత్య చేసిన ఉన్మాదులు ముస్లింలు కారు. ఆస్ట్రియా రాజు ఆర్క్‌డ్యూక్ ఫెర్డినాండ్‌ను హత్య చేసి 1914-1918లో మొదటి ప్రపంచ యుద్ధానికి కారకులయి 20,000,000-70,000,00 మందిని పొట్టన

బెట్టుకున్నవారు ముస్లింలు కారు. 1917-1921 మధ్య కాలంలో రష్యా అంతర్యుద్ధం, బయటి దేశాల జోక్యంతో 5,000,000-9,000,000 మందిని చంపిన పాపాన్ని మూటగట్టుకున్నవారు ముస్లింలు కారు. 1937- 1945 మధ్య కాలంలో రెండవ చైనా జపాన్ యుద్ధం 20,000,000 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోవడానికి కారకులయిన వారు ముస్లింలు కారు. ప్రొటెస్టెంట్ మరియు కెథోలిక్‌ల మధ్య జరిగిన 30 సంవత్సరాల 1615-1815 యుద్ధంలో ముస్లింలు లేరు. రెండో ప్రపంచ యుద్ధం (1939-1945) 60,000,000- 70,000,000 మంది మరణించారు. కారకులు ముస్లింలు కారు. గెరిల్లా యుద్ధాలు చేసిన మావో జెదాంగ్ నుంచి హెూచి మిన్హ్ మరియు ఫిడెలో క్యాస్ట్రో వరకు లక్షలాది సామాన్య ప్రజల మరణానికి కారకులైన వారు ముస్లిములు కారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం పాలస్తీనాలో- హగన, ఇర్గున్, స్టెర్న్ గ్యాంగ్ మొదలయిన ముఠాలు హెూటళ్ళను, జన సంచార ప్రాంతాలను బాంబు దాడులతో పేల్చిన ఆద్యులు, కల్లోల జనకులు యూదులు ముస్లింలు కారు. తర్వాతి కాలంలో ఏర్పడిన ఇజ్రాయీల్ ప్రభుత్వానికి ఈ ఉగ్రవాద తెగల నాయకులే అధినాయకులయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే, జర్మనీలో బాదెర్‌మైన్ హాఫ్స్ అనే ముఠా, ఇటలీలోని రెడ్ బ్రిగేడ్స్, జపాన్‌లోని అంష్రిన్రిక్యో అనే బౌద్ధమత తెగ, ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ, స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలలో ఈటీఏ-బాస్క్ ఉగ్రవాద సంస్థ, ఆఫ్రికా-ఉగాండాలోని లార్డ్స్ సాల్వేషన్ ఆర్మీ అనే ఉగ్రవాద సంస్థ, శ్రీలంకలోని ఎల్.టీ.టీ.ఈ, బింద్రన్ వాలెన్ నాయకత్వంలో పని చేసిన మిలిటెంట్లు, యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం, అస్సాం బోడోస్, మిజోలు. వీటిలో ఏ ఒక్క సంస్థతో ముస్లింలకు ఎలాంటి సంబంధం లేదు. ఇక్కడ గమనించాల్సిన కొసమెరుపు, జిత్తులమారి నక్కల ఎత్తుగడ ఏమిటంటే, అన్య మతాల, సిద్ధాంతాల ఉగ్రవాద సంస్థల పేర్లు ఆంగ్లంలో కుదించబడి ఉండగా ముస్లిం ఉగ్రవాద సంస్థలుగా పేర్కొంటున్న వాటికి అరబీ పేర్లను అతికించే ప్రయత్నం జరుగుతోంది. ఈ వివరణ వల్ల అర్థమయ్యేది ఏమిటంటే, ఉగ్రవాదం, యుద్ధోన్మాదం అనేది ఏ ఒక్క మతానికి సంబంధించినది ఎంత మాత్రం కాదు. మతాన్ని మత్తుగా పరిగణించే ప్రబుద్ధులు సయితం ఇందులో పెద్ద సంఖ్యలోనే ఉన్నారన్నది గమనార్హం. వాస్తవం ఇదయినప్పుడు కేవలం ముస్లింలనే నిందించడం, ఎక్కడ ఏ దుర్ఘటన జరిగినా ముందుగా వారి పేరునే వెల్లడించడం ఎందుకు జరుగుతోంది? ముస్లింల పట్ల ఎందుకీ కక్ష? సునిశితంగా ఆలోచించాలి!

## వివక్ష?

ఒక క్రైస్తవ సన్యాసిని తల నుంచి పాదాల దాకా నిండు వస్త్రాలు ధరిస్తే నేటి ప్రపంచం ఆమెను గౌరవిస్తుంది. ఆమె దైవ సేవ కోసం అంకితమైందని చెబుతుంది. అదే ఒక ముస్లిం మహిళ నిండు వస్త్రాలు ధరిస్తే ఆమె అణచివేయ బడుతుందని కాకి గోల చేస్తోంది లోకం. ముస్లిం మహిళ పట్ల ఎందుకీ వివక్ష?

ఒక యూదుడు, ఒక హిందువు, ఒక సిక్కు, ఒక శాస్త్రవేత్త గడ్డం పెంచితే అతను తన నమ్మిన సిద్ధాంతానికి అంకితమయ్యాడు అంటారు. అదే ఒక ముస్లిం గడ్డం పెంచితే అతన్ని తీవ్రవాదిగా, మత ఛాందస వాదిగా గగ్గోలు పెడతారు. ముస్లిం పౌరుల పట్ల ఎందుకీ దురనుమానం?

ఒక పాశ్చాత్య మహిళ ఇంటి పట్టున ఉండి కుటుంబాన్ని, పిల్లల్ని చూసుకుంటే ఆమె తన కుటుంబానికి మేలు చేస్తున్న త్యాగమూర్తి అంటారు. అదే ఒక ముస్లిం గృహిణి అలా చేస్తే దిక్కులు పిక్కటిల్లేలా 'వంటింటి కుందేల'ని, 'కుటుంబ బానిసత్వం నుండి ఆమెకు విముక్తి కల్పించాలంటూ అరుపులు. ముస్లిం గృహిణి పట్ల ఎందుకీ వివక్ష?

తమ సబ్జెక్టుపై సాధన చేసే విద్యార్థులకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉందంటారు. అదే ఇస్లాం విద్యార్జన గరిపేవారి భవిష్యత్తు అంధకారమయమని నిరుత్సాహపరుస్తారు.

ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న 170 కోట్ల మంది ముస్లింలను విస్మరించి విశ్వశాంతి సాధ్యమా? ఒక యూదుడు కాని, ఒక క్రైస్తవుడు కాని, ఒక హిందువు కాని, ఒక సిక్కు కానీ, ఒక కమ్యూనిస్టుకానీ, ఒక ఫారసీయుడుకానీ, ఒక లౌకికవాదిగానీ నేరం చేస్తే అప్పుడు అతని మతం గురించి గానీ, అతని సిద్ధాంతం గురించి గానీ ఎవరూ మాట్లాడరు. అదే 170 కోట్ల మంది ముస్లింలలో ఎవడో ఒకడు ఏదయినా నేరం చేస్తే, 48 ముస్లిం దేశాలలో ఏదోక దేశం రాజకీయ స్వార్థాల కోసం ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే పాశ్చాత్య మీడియా నుండి మొదలు ప్రాంతీయ మీడియా వరకూ అందరూ ఇస్లాం మతాన్ని ఆడి పోసుకుంటారు. ఇస్లాం పట్ల ఎందుకింత వివక్ష?

ఇతర మతాలు, ఇతర సిద్ధాంతాలకు చెందిన అమ్మాయిలు ఏ దుస్తులు నచ్చితే ఆ దుస్తులు ధరించి పాఠశాలలకు వెళ్ళవచ్చు. వారికి ఆ వెసులుబాటు ఉంది. కాని అదే ముస్లిం అమ్మాయిలు నిండు వస్త్రాలు ధరించి కాలేజీలకు వెళితే యాజమాన్యం వారికి

**మిగతా 29వ పేజీలో...**

# కవిత్వం గురించి కొన్ని మాటలు




**- వాహెద్**

**కవిత్వం** అంటే ఏమిటి. వర్డ్స్ వర్త్ కవిత్వానికి ఒక్క పంక్తిలో ఒక నిర్వచనం ఇచ్చాడు. Spontaneous overflow of powerful feelings. ఇది ఒక్క పంక్తిలో చెప్పిన నిర్వచనమే అయినా కాస్త లోతుగా ఆలోచించవలసిన నిర్వచనం. కవిత్వం అనేది mood, inspiration ఈ రెండింటిపై ఆధారపడి ఉంటుంది. కవి అనుభూతుల చుట్టూ కవిత్వం తిరుగుతుంది. అంటే కవిత్వం అనేది ఒక ఊహల ఊట. కవిత్వానికి మూలస్థానం మనిషి హృదయం. అది మనసులో పుడుతుంది. మనసు నుంచి ప్రవహిస్తుంది. మరోవిధంగా చెప్పాలంటే, కవిత్వానికి లాజికల్ ఆలోచనలకు సంబంధం లేదు. లాజికల్‌గా ఆలోచించే మెదడు కవిత్వానికి మూలస్థానం కాదు. లాజికల్ ఆలోచనలు, వాదనలు, మీమాంసలు, విశ్లేషణలు, సమీక్షలు ఇవన్నీ మనిషిని మేధావిగా నిలబడతాయేమో కాని కవిగా మాత్రం కాదు. కవి లాజికల్‌గా ఆలోచించవచ్చు, లాజికల్‌గా ఆలోచించే శక్తి సామర్థ్యాలు కవిలో ఉండవచ్చు. కవి చాలా పెద్ద మేధావి కూడా కావచ్చు. కాని కవిత్వం మాత్రం హృదయం నుంచే ప్రవహిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే కవి ఒక మేధావి కావచ్చు కాని ఒక మేధావి కవి కాలేడు. కవిత్వం అనుభూతుల, భావావేశాల ఒక సహజ ప్రవాహం. ఇది మనిషి తన మేధస్సుతో తవ్విన కాలువ కాదు. బలమైన అనుభూతి లేనట్లయితే కవిత్వం రాదు. భావావేశాల తుఫానులో చిక్కుకోనట్లయితే కవిత్వం రాదు.

ఈ వాదన బహుశా ఇలియట్ వాదనకు కాస్త విరుద్ధంగా కనిపించవచ్చు. వ్యక్తిగత భావావేశాలు, అనుభూతులకు కవిత్వం దూరంగా ఉండాలని ఇలియట్ అంటాడు. మనం ఈ వాదనలను కాస్త లోతుగా చూడవలసిన అవసరం ఉంది.

వర్డ్స్ వర్త్, ఇలియట్ వీరిద్దరు చెప్పిన మాటలు పరస్పర విరుద్ధంగా ఉన్నట్లు కనిపించినా వాస్తవానికి వాటి మధ్య సంబంధం ఉంది. బలమైన భావావేశాలు spontaneousగా (అనాలోచితంగా, సహజంగా) ప్రవహించడమే కవిత్వమని వర్డ్స్ వర్త్ అన్నాడు. అయితే దానితో పాటు మరో మాట కూడా చెప్పాడు. it takes its origin from emotion recollected in tranquility. అంటే, ఈ భావావేశాలు ప్రశాంత చిత్తంతో ఉన్నప్పుడు జాపకాల పొరలను ఛేదిస్తూ కవిత్వంగా ప్రవహిస్తాయి. వర్డ్స్ వర్త్ ఉపయోగించిన స్పాంటేనియస్ అన్న పదం ఇక్కడ అకస్మాత్తుగా అన్న భావాన్ని స్ఫురింపజేస్తున్నప్పటికీ అకస్మాత్తుగా జరిగే ఈ చర్య అప్పటికప్పుడు జరిగే చర్యగా పొరబడరాదు. దీన్ని మరికాస్త వివరంగా చూద్దాం. నిజానికి వర్డ్స్ వర్త్ ఉపయోగించిన స్పాంటేనియస్ అన్న పదం వల్ల ఆయన చెప్పిన రెండు మాటలు ఒకదానికి ఒకటి విరుద్ధంగా మనకు కనబడతాయి. poetry is the spontaneous overflow of powerful feelings చెప్పిన తర్వాత ఆయన it takes its origin from emotion recollected in tranquility అని కూడా అన్నాడు. వర్డ్స్ వర్త్ చెప్పిన ఈ రెండు మాటలను రెండు నదులుగా తీసుకుంటే, వాటి సంగమమే కవిత్వం. అంటే బలమైన భావావేశాలు, లోతయిన ధ్యానం (ఆలోచన అనే పదం కన్నా ఇక్కడ ధ్యానం అన్న పదమే సరయినదిగా భావిస్తున్నాను) ఈ రెండింటి కలయికే కవిత్వం.

కవి కేవలం తన సెన్సిబిలిటీ పై మాత్రమే ఆధారపడడం జరగదు. ఏదైనా ఒక దృశ్యం లేదా సంఘటన కవిపై బలమైన ప్రభావం వేస్తుంది. ఆ దృశ్యానికి, సంఘటనకు కవి స్పందనలకు ప్రేరణని స్తుంది. కవిలో లోతయిన ఆలోచనలకు కారణమవుతుంది. హృదయంలోని భావావేశాలు, ఆలోచనలు మనిషిని ఒక విధమైన ధ్యాన ముద్రలో లీనమయ్యేలా చేస్తాయి. ఆ భావావేశాలను, ఆలోచనలను ఒక కవితగా మలచడానికి ప్రశాంతచిత్తం కూడా అవసరం.

ఇక్కడ ఇలియట్ చెప్పిన వ్యక్తిగత భావావేశాల ప్రభావానికి కవి దూరంగా ఉండాలన్న మాట గమనించదగింది. ఒక దృశ్యం లేదా సంఘటన కవిలో కలిగించిన స్పందనలు, ప్రేరణ వ్యక్తిగతమే, కాని ఆ తర్వాతి ఆలోచనలు వ్యక్తిగత ప్రతిస్పందనలు కూడా కావచ్చు. కాని కవిత రూపుదిద్దుకుంటున్నప్పుడు వర్డ్స్ వర్త్ చెప్పిన ప్రశాంతచిత్తం ఆ వ్యక్తిగత ప్రభావాలను దూరం చేస్తుంది. విశాలమైన, ఉదాత్తమైన జీవన వాస్తవాలను ఆవిష్కరించేలా చేస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే వర్డ్స్ వర్త్ చెప్పిన మాటలు, ఇలియట్ చెప్పిన మాటలు కవిత్వ స్వభావాన్ని మనకు పరిచయం చేస్తున్నాయి. కవిత్వం వ్యక్తిగత ప్రతిస్పందనల హృదయస్పందనల ఆలోచనల ఒక విస్ఫోటనం. తుఫాను ముందరి ప్రశాంతత వంటి ప్రశాంత చిత్తం కవిలో ఈ విస్ఫోటనానికి ముందు ఉంటుంది.

ఒక కవిత రూపుదిద్దుకునే పరిణామక్రమాన్ని ఇప్పుడు మనం మరికాస్త తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. కవి ఒక వస్తువునో, ఒక మనిషినో, ఒక సంఘటననో, ఒక దృశ్యాన్నో చూస్తాడు. అది కవిలో బలమైన స్పందన కలుగజేస్తుంది. మనసులో భావావేశాలు ఉబుకుతాయి. ఆగ్రహంతో కళ్ళెర్రబడవచ్చు, ఆవేదనతో కళ్ళు చెమరించవచ్చు. కాని ఆ వెంటనే కవిత తయారై పోదు. కవి ఆ భావావేశాలను తనలో ఇంకిపోయేలా చేస్తాడు. ఆ భావావేశాలు సృష్టించిన ఆలోచనల సుడిగుండాలు కూడా మనసులో ఇంకిపోయేలా చేస్తాడు. కవి మనసులో ఆ భావావేశాలు, ఆలోచనలు అగ్నిపర్వత గర్భంలో మాగ్మాలా చడిచప్పుడు లేని స్థితికి చేరుకునే వరకు వాటిని కొంతకాలం వదిలేస్తాడు. కొంతకాలానికి ఒక తుఫాను ముందరి ప్రశాంతత మాదిరి ధ్యాన సముద్రంలో కవి హృదయంలోని ఒక్కో ఆలోచన, ఒక్కో అనుభూతి, ఒక్కో భావావేశం ఉబికి వస్తుంది. అదే కవితగా సమాజంలో ప్రవహిస్తుంది. కాబట్టి ఒక సంఘటన జరిగిన వెంటనే రాసే కవిత వేరు, కొంతకాలం ఆ సంఘటనలో లీనమై పోయిన తర్వాత రాసే కవిత వేరు. ఈ రెంటిలో ఏది కవిత్వానికి నిజమైన ప్రాతినిథ్యం వహిస్తుంది?

ప్రముఖ కవి జావేద్ అక్తర్ ఒక సందర్భంలో కవిత్వాన్ని thought felt అన్నాడు. ప్రతి కవికి కవిత్వం faithful companion. కవి రాసినా రాయకపోయినా అతని మనసులో కవిత్వం ప్రవహిస్తూనే ఉంటుంది. అది జీవితంలో కవిత్వ గుబాళింపుగా కవి చుట్టూ అలుముకుంటుంది. కూటి కోసం కూలి కోసం ప్రయత్నాల్లో రాసే సమయం చిక్కకపోవచ్చు. కాని మనసులోని కవితలు ఏదో ఒక సమయంలో కవిని నిలదీస్తాయి. రాయకపోతే పోరుపెట్టి వేధిస్తాయి. పెరుమళ్ మురుగన్ ఇదే విషయాన్ని చెప్పాడు. తాను పనుల ఒత్తిడి వల్ల రాయలేకపోయినా మనసులో భావాలు గుర్రాల్లా గ్యాలప్ చేస్తూనే ఉండేవన్నాడు. ఆ భావాలను కవితలుగా మలుస్తూ వెళ్ళానని అన్నాడు.

ఒక సంఘటన జరిగిన వెంటనే వచ్చే కవితల్లో భావావేశాల ఉధృతి ఉండవచ్చు, శిల్పపరంగా కూడా కవి ప్రతిభ వల్ల కవిత గొప్ప కవితగా కనబడవచ్చు. కాని కవిత్వ సారం తక్షణ కవిత్వంలో ఉంటుందా? ఈ ప్రశ్నకు సమాధానం అంత తేలిక కాదు.

27వ పేజీ తరువాయి...

లోనికి రాకుండా అడ్డుకుంటోంది. ముస్లిం విద్యార్థినుల విషయంలో ఏమిటీ అన్యాయం?

ఇస్లామీయ చట్టాలను, ఇస్లామీయ జీవన విధానాన్ని ఒక్కమారయినా పరిశీలించకుండా పాశ్చాత్త సాహిత్యాన్ని, మీడియాను అనుకరిస్తూ నేడు మన ఆంధ్ర రాష్ట్రాన కూడా కొందరు ఇస్లాం, ముస్లింలకు వ్యతిరేకంగా రచనలు చేస్తూ కల్లోల జనకుల చేత సన్మానాలు పొందుతున్నారు.

వీరు సయితం ఆలోచించాల్సిందేమిటంటే, భారతదేశంలో శాంతి సుస్థిరతల వాతావరణం నెలకొనాలంటే, 25 కోట్ల మంది ముస్లింలను విస్మరించి అది సాధ్యమా? ఇదంతా ఎందుకు? కేవలం వారు ముస్లిం అయినందుకేనా? ఇంతకీ వారు చేసిన తప్పు-సర్వ శక్తుడు, స్తోత్రనీయుడయిన అల్లాహ్‌ను విశ్వసించడం తప్ప మరొకటి కాదు.

అయితే ఇలా చేసే వారిని నాటి నుండి నేటి వరకు ఒక విచిత్రం ఎగతాళి చేస్తూనే ఉంది. గమనించారో లేదో! ఎవరు ఎంత అణచివేయాలని చూసినా, ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా, ఎవరు ఎంత రెచ్చిపోయి మాట్లాడినా నాటికీ, నేటికీ ప్రపంచంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న ధర్మం ఇస్లాం మాత్రమే.

"వారు తమ నోళ్ళతో ఊది అల్లాహ్ అఖండ జ్యోతిని ఆర్పివేయ జూస్తున్నారు. అయితే అల్లాహ్ కూడా తన జ్యోతిని పరిపూర్ణం గావించిగాని వదలడు. అది అవిశ్వాసులకు ఎంత సహించరానిదయినా సరే". (దివ్య ఖుర్‌ఆన్-9:32)

# మనోవాంఛల దాస్యం జీవితంపై వేసే దుష్ప్రభావం

15వ పేజీ తరువాయి...

10. భౌతికవాదం మనిషిని అవకాశవాదిగా మార్చేస్తుంది. మనిషి తన వ్యక్తిగత స్వార్థానికి జాతీయ, సాముదాయిక ప్రయోజనాల కన్నా అధిక ప్రాముఖ్యం ఇస్తాడు. చివరకు ఆర్థిక ప్రయోజనాలు లభిస్తుంటే శత్రువులతో కూడా చేతులు కలుపుతాడు. జాతీయ ప్రయోజనాలు, దేశప్రయోజనాలను కూడా తుంగల్లో తొక్కడానికి వెనుకాడడు. స్వార్థ ప్రయోజనాల కోసం జాతీయ ప్రయోజనాలను బలిపెడతాడు. ఇలాంటి వారి గురించి దివ్యఖుర్‌ఆన్ ఇలా హెచ్చరించింది.

''ఈ దుర్మార్గుల వైపునకు కొంచెమైనా మొగ్గకండి. ఒకవేళ మొగ్గినట్లయితే నరకంలో చిక్కుకుపోతారు. మిమ్మల్ని దేవుని నుండి కాపాడగల సహాయకుడూ, సంరక్షకుడూ ఎవ్వడూ మీకు దొరకడు. ఎక్కడి నుండి మీకు సహాయం లభించదు.'' (హూద్: 113)

ఇవే కాకుండా ఇంకా అనేక రుగ్మతలున్నాయి. ఇవన్నీ భౌతికవాదం, ప్రాపంచిక వ్యామోహం వల్ల జనిస్తాయి. ఉదాహరణకు కాపట్యం, పిరికితనం, విశ్వాసఘాతుకం, ప్రదర్శనా బుద్ధి, గర్వాతిశయం వగైరా. ఈ వ్యాధుల నుంచి మనిషి విముక్తి పొందాలంటే ప్రపంచవ్యామోహం అనే సంకెళ్ళు తెంచుకోవాలి. ఆధ్యాత్మిక విలువలను, మానవ ఔన్నత్యాన్ని తెలుసుకోవాలి.

### ఇస్లామీయ బోధనల్లోని సమతుల్యం

ఇస్లామ్ మనిషి జీవితంలోని సమతుల్య భావనలను ప్రతిపాదిస్తుంది. శరీరం, ఆత్మ రెండింటి అవసరాలను పూర్తి చేస్తుంది. పరలోక సాఫల్యం మనిషి లక్ష్యంగా పేర్కొం టుంది. అందువల్ల మనిషి ప్రపంచ జీవితాన్ని చక్కగా గడుపుతూ పరలోకం కోసం ఏర్పాట్లు కూడా చేసుకోవాలి. అందుకు అవసరమైన విద్యాజ్ఞానాలు పొందాలి. ఇస్లామ్ దృష్టిలో ధనసంపదలు, ప్రాపంచిక సరంజామా ఇవన్నీ కేవలం ఒక బాటసారికి అవసరమైన సామగ్రి మాత్రమే. ఎంత అవసరమో అంత సామగ్రి పొందడానికి తప్పక ప్రయత్నించాలి. కాని ఎల్లప్పుడు అసలు లక్ష్యం పరలోకంపై దృష్టి ఉండాలి. ప్రయాణ సామగ్రి గురించిన చింతలో గమ్యాన్ని మరిచిపోరాదు. జీవితలక్ష్యాన్ని విస్మరించరాదు. దివ్యఖుర్‌ఆన్ ఈ విషయమై ఇలా చెప్పింది:

''ఈ సంతానమూ కేవలం ఐహిక జీవితపు తాత్కాలిక అలంకారాలు మాత్రమే. అసలు, శాశ్వతంగా ఉండిపోయే పుణ్యకార్యాలే నీ ప్రభువు దగ్గర పరిణామం రీత్యా ఉత్తమ మైనవి.'' (కహఫ్: 46)

దివ్య ఖుర్‌ఆన్ ప్రపంచాన్ని పూర్తిగా మరిచిపోవాలని చెప్పదు.

శరీరానికి కావలసిన పోషణకు సంబంధించిన అవసరాల మేరకు సంపాదించడాన్ని అడ్డుకోదు.

ప్రపంచంలో కూడ నీ వాటాను విస్మరించకు (ఖసస్: 77). అలాగే ప్రపంచమే సర్వస్వం అని కూడా భావించరాదు. పరలోక ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రపంచం పరలోకం గురించి సమగ్రమైన భావనను దివ్యఖుర్‌ఆన్ ఇలా పేర్కొంది:

''వారిలో కొందరు, ''మా ప్రభూ! మాకు ఈ లోకంలోనే అన్నీ ప్రసాదించు'' అని ప్రార్థిస్తారు. అలాంటివారికి పరలోకంలో ఏ భాగమూ లేదు. ఇంకా కొందరు ఈవిధంగా ప్రార్థిస్తారు : ''మా ప్రభూ! ఇహలోకంలోనూ, పరలోకంలోనూ మాకు మంచిని ప్రసాదించు. మమ్మల్ని నరకబాధ నుండి కాపాడు.'' ఇలాంటి వారు తమ సంపాదనకు అనుగుణంగా ఉభయ లోకాలలో తమ వాటాను పొందుతారు. లెక్క తేల్చటం అల్లాహ్‌కు ఎంతోసేపు పట్టదు.'' (బఖర: 200-202)

ప్రపంచ వ్యామోహం వల్ల మనిషి ధర్మంపై నడుచుకుంటే తన ప్రాపంచిక జీవితం నాశనమైపోతుందని భయపడతాడు. దివ్య ఖుర్‌ఆన్ ఈ ఆలోచనలను ఖండిస్తుంది. పరలోక చింత ఇహలోక జీవితాన్ని నాశనం చేయదు, పైగా ప్రాపంచిక వ్యవహారాలను మరింత చక్కబరుస్తుంది. దివ్యఖుర్‌ఆన్ ఇలా పేర్కొంది:

''పురుషుడైనా స్త్రీ అయినా సత్కర్మలు చేస్తే, విశ్వాసి అయినపక్షంలో మేము అతనిని ప్రపంచంలో పరిశుద్ధ జీవితం గడిపేలా చేస్తాము. (పరలోకంలో) అటువంటి వారికి వారి ఉత్తమ కార్యాలకు అనుగుణంగా ప్రతిఫలాలను ప్రసాదిస్తాము.'' (నహ్ల్: 97)

ఇస్లాములోని ఈ ప్రయోజనాత్మకమైన, శుభ్రమైన, స్వచ్ఛమైన, సముచితమైన, సమతుల్యమైన, ఆచరణాత్మక బోధనల ద్వారా ముస్లిములు ఒక సత్సమాజాన్ని స్థాపించి ఆచరణాత్మక నమూనా ప్రపంచానికి చూపించగలరు. ఇతరులు కూడా ఈ జీవనవిధానం, ఇందులోని ఆచరణాత్మక నమూనాను చూసి తమ ఆచరణలను కూడా చక్కదిద్దుకునే ప్రోత్సాహం లభిస్తుంది. తమ జీవన వ్యవస్థను ఇస్లామ్ వెలుగులో తీర్చిదిద్దుకునే వీలు చిక్కుతుంది. కాని దురదృష్టవశాత్తు కాలక్రమేణా ముస్లిముల ఆలోచనల్లో నిరాశావాదం వారి ఆచరణలను దెబ్బతీసింది. పెద్దసంఖ్యలో ఇస్లాములోని సమతుల్య జీవనవ్యవస్థను, ఆచరణాత్మక నమూనాను విడిచి ప్రపంచ వ్యామోహ విధానాలు అనుసరించడం ప్రారంభించారు. వారి నోట విశ్వాసవచనం ఉన్నప్పటికీ మనో మస్తిష్కాల్లో ప్రపంచవ్యామోహం అలుముకుంది. పాశ్చాత్య భౌతికవాదం ఆదర్శంగా మారింది. వారి ఆచరణా తీరు, ఆలోచనాతీరు పాశ్చాత్యులను అనుసరించడంగా మారింది. మౌలానా సయ్యద్ అబుల్ హసన్ అలీ నద్వీ ఈ పరిస్థితిని చక్కగా విశ్లేషంచారు:

''ముస్లిములు ఒక సైద్ధాంతిక నిబద్ధత, ఉన్నత నైతికత, దృఢమైన వ్యక్తిత్వం ఉన్న సమూహంగా ఉన్నత స్థాయి నుంచి పతనమైన సిద్ధాంత రాహిత్యం, విశ్వాసరాహిత్యం, అవకాశవాద స్థాయికి దిగజారడం ప్రారంభమయ్యింది. ఎలాంటి నైతిక ప్రమాణం లేనివారిగా మిగిలిపోయారు. కేవలం లాభాపేక్ష, స్వార్థం, అవకాశవాదం లక్ష్యాలుగా మారి పోయాయి. ఈ మార్పు ఎప్పుడు ప్రారంభమయ్యిందంటే భారతదేశంలో, మొత్తం ఇస్లాం ప్రపంచంలో (ఇవన్నీ పాశ్చాత్య ప్రభావం కిందనే ఉండేవి), ముస్లిములకు పాశ్చాత్య సంస్కృతి, పాశ్చాత్య ఫిలాసఫీ, పాశ్చాత్య ప్రమాణాల వైపు ఆహ్వానించడం జరిగింది. పాశ్చాత్య నైతికత, ఫిలాసఫీ, శాస్త్రాలు, రాజనీతి ఈ కాలంలోని ప్రతి విద్యార్థి, ప్రతి చదువుకున్న వాడికి తెలుసు. యూరప్ జీవన విధానం భౌతికవాదంపై ఆధారపడి ఉంది. ప్రయోజనాల వ్యామోహం, అవకాశవాదం ఈ జీవనవిధానంలో ప్రధానమైనది. యూరప్ చర్చి ప్రాబల్యం నుంచి బయట పడిన తర్వాతి నుంచి ఒకే ఒక్క ఆచరణాత్మక ధర్మాన్ని అవలంబించడం ప్రారంభించింది. అది భౌతికవాదం.'' (అల్ ఫుర్ఖాన్ మాసపత్రిక, మూడవ సంచిక, హి.శ.1345)

**(సమాప్తం)**

తెలుగు చేతిలో సత్య దీపిక
నిత్య వేదిక
సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక



- రూహీ

# దురాక్రమణల దుష్ట చరిత్ర

**బక్రీద్ పండుగ** ముగిసిన మూడు రోజుల తర్వాత గాజాపై ఇస్రాయీల్ చేసిన దాడిలో కనీసం 21 మంది మరణించారు. రఫాపై ఇస్రాయీల్ దాడి సమస్యను మరింత సంక్లిష్టం చేసింది. రఫాలో దాదాపు పదిలక్షల మంది శరణార్థి శిబిరాల్లో ఉన్నారు. మరోవైపు ఇస్రాయీల్ అంతర్జాతీయంగా ఏకాకి అవుతోంది. అయినా ఇస్రాయీల్ దాష్టికాలు ఆగడం లేదు. అంతర్జాతీయ న్యాయస్థానం కేవలం కాగితం పులి మాత్రమే అని తేలిపోయింది.

పాలస్తీనాలో ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూస్తోంది. 1980ల్లో అప్పటి ఇస్రాయీల్ ప్రధాని మెనాషిమ్ బెగిన్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు కావాలంటే ఎవరైనా సరే టెల్ అవీవ్ నుంచి వెళ్ళాలి అన్నాడు. పాట్ బుచానన్ కూడా 1990ల్లో అమెరికా అధ్యక్ష భవనం నిజానికి ఇస్రాయీల్ ఆక్రమించుకున్న భూభాగం అని కూడా వ్యాఖ్యానించాడు. అమెరికా అధ్యక్షులు తప్పనిసరిగా ఇస్రాయీల్‌ను సమర్థిస్తూ వస్తున్నారన్నది చరిత్రలో స్పష్టంగా తెలుస్తున్న వాస్తవం. దీని వెనుక జియోనిస్టు కుట్రలున్నాయనే కథనాలు కూడా వినిపించాయి. మరోవైపు ఇస్రాయీల్ లాబీ నిధులు వారికి ఎన్నికల్లో ఉపయోగపడతాయి.

గత యాభయ్యేళ్ళుగా ఏం జరిగిందో ప్రపంచం మరిచిపోలేదు-

జెరుసలేమ్ ఇస్రాయీల్ ఆక్రమించుకుని అర్ధశతాబ్ది పూర్తయ్యింది. బైతుల్ ముఖద్దిస్ యాభయ్యేళ్ళుగా తమ దురాక్రమణలో ఉన్న సందర్భంగా ఇప్పుడు ఇస్రాయీల్ సంబరాలు కూడా జరుపుకుంటుంది. ప్రపంచం తమాషా చూస్తోంది. దుర్మార్గం, దౌర్జన్యాలపై పండగ చేసుకోవడం కన్నా సిగ్గుచేటు మరొకటి ఉండదు.

వెస్ట్ బ్యాంక్ ప్రాంతాన్ని ఇస్రాయీల్ ఆక్రమించుకుని యాభయ్యేళ్ళు గడిచాయి. సిల్వర్ జుబ్లీ ఉత్సవాలు చేసుకోవాలని ఇస్రాయీల్ నిర్ణయించింది. అమెరికా వత్తాసుతో, పాశ్చాత్యదేశాల దన్నుతో ఇస్రాయీల్ అనేక ఐక్యరాజ్యసమితి తీర్మానాలను తుంగల్లో తొక్కుతూ అమానుష దౌర్జన్యాలకు ఆ ప్రాంతంలో పాల్పడుతుందన్నది అందరికీ తెలిసిన విషయమే. వెస్ట్ బ్యాంక్ దురాక్రమణ జరిగి యాభయ్యేళ్ళు పూర్తయిన సందర్భంగా ఇస్రాయీల్ దౌర్జన్యాలు, దుర్మార్గాలు మరింత పెరిగాయి. అమెరికా వత్తాసు తనకు ఎల్లప్పుడు లభిస్తుందన్న ధీమాతో ఇస్రాయీల్ ఏం చేసినా చెల్లుతుందని భావిస్తోంది. చివరకు ఐక్యరాజ్యసమితి ఇస్రాయీల్ దుర్మార్గాలు అడ్డుకోడానికి తీవ్రంగా విమర్శించక తప్పలేదు. పలస్తీనా ప్రజలపై ఇస్రాయీల్ దుర్మార్గపు విధానాలను, ఇస్రాయీల్ దురాక్రమణను, దౌర్జన్యాలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి ఇటీవల తీవ్రంగా విమర్శించింది.

ఐక్యరాజ్యసమితిలో మానవహక్కుల హైకమీషన్ ఇస్రాయీల్ దాష్టికాలను ఎండగట్టింది. బైతుల్ ముఖద్దిస్‌లో నివసిస్తున్న పలస్తీనా ప్రజలకు కనీస జీవితావసరాలు కూడా లభించడం

లేదని, దీనికి కారణం ఇస్రాయీల్ దురాక్రమణ, ఇస్రాయీల్ అనుసరిస్తున్న అమానుష, దుర్మార్గపు విధానాలేనని అభిశంసించింది. ఇస్రాయీల్ 1967లో బైతుల్ ముఖద్దిస్ పై దురాక్రమణకు పాల్పడింది. నిజం చెప్పాలంటే ఇస్రాయీల్ దురాక్రమణ 1967లో కాదు 1922లో ప్రారంభమైన పాశ్చాత్య కుట్రల పరంపరలో ఒక భాగం మాత్రమే. 1922లో ఉస్మానియా ఖిలాఫత్ కుప్పకూలిన తర్వాతి నుంచి ఈ కుట్రలు ప్రారంభమయ్యాయి. ఉస్మానియా ఖిలాఫత్ కుప్పకూలడంతో వలసవాద శక్తులకు కొత్త బలం దొరికింది. ముస్లిము ప్రపంచంలో సమైక్యత, ఐకమత్యం అన్నవి కూడా ఉస్మానియా ఖిలాఫత్‌తోపాటు కూలిపోయాయి. ఆ తర్వాతి నుంచి నేటి వరకు మళ్ళీ పునరుద్ధరణ జరగలేదు. బ్రిటన్, అమెరికా దేశాలు కలిసి అరబ్బు భూభాగాల్లో ఇస్రాయీల్‌ను ఏర్పాటు చేసి మొదలుపెట్టిన రాజకీయ కుట్రలు నేటికీ కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఇస్రాయీల్ వెస్ట్ బ్యాంక్ పై దురాక్రమణకు యాభయ్యేళ్ళ పండగ సిల్వర్ జుబ్లీ జరుపుకోవడం అన్నది కేవలం వెస్ట్ బ్యాంక్ దురాక్రమణకు మాత్రమే కాదు, ఉస్మానియా ఖిలాఫత్‌ను కూల్చడానికి పాశ్చాత్య కుట్రలన్నింటికీ ఇది చిహ్నం. అరబ్బు గడ్డపై ఇస్రాయీల్ ఏర్పడడానికి కీలకపాత్ర పోషించిన బ్రిటన్ కూడా ఈ సిల్వర్ జుబ్లీ ఉత్సవాల్లో చురుకుగా పాల్గొంటోంది.

పలస్తీనా విషయంలో విచిత్రమైన రాజకీయాలు నడుస్తున్నాయి. బ్రిటన్ లేబర్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో పలస్తీనా ప్రత్యేక స్వతంత్ర రాజ్యానికి పూర్తి మద్దతు ప్రకటించింది. ఎన్నికల్లో విజయం లభిస్తే వెంటనే స్వతంత్ర పలస్తీనాను గుర్తిస్తామని చెప్పింది. పలస్తీనా సమస్య విషయంలో లేబర్ పార్టీ రెండు రాజ్యాల ఫార్ములాకు పూర్తి మద్దతిస్తుందని, పలస్తీనా సమస్యకు సైనిక పరిష్కారం ఏదీ లేదని చెప్పింది. అంతేకాదు, లేబర్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో గాజా దిగ్బంధాన్ని వెంటనే తొలగించాలని కూడా డిమాండ్ చేసింది. దిగ్బంధం, దురాక్రమణ, అక్రమ నివాసాల నిర్మాణం ఇవన్నీ అంతం కావాలని లేబర్ పార్టీ ప్రకటించింది.

బ్రిటన్ పార్లమెంటు కూడా పలస్తీనా సమస్య విషయంలో సానుకూలంగా మాట్లాడుతోంది. బ్రిటన్ ప్రభుత్వ వైఖరిని పార్లమెంటు తీవ్రంగా విమర్శించింది. రెండు రాజ్యాల ఫార్ములా విషయంలో ఖచ్చితంగా నిలబడాలని సూచించింది. నిజానికి పలస్తీనా సమస్యలకు అసలు కారణం బ్రిటన్. 1922లో బ్రిటన్ సామ్రాజ్యవాద రాజకీయాలు, ఉస్మానియా ఖిలాఫత్ కూలిపోవడం వంటి సంఘటనలు జరక్కపోయి ఉంటే, బ్రిటన్, అమెరికాలు వెన్నుదన్నుగా ఉండి పలస్తీనా భూభాగంలో బలవంతంగా ఇస్రాయీల్ ఏర్పాటు చేయకుండా ఉన్నట్లయితే నేడు ఈ సమస్యే ఉండేది కాదు. ఇస్రాయీల్ దుర్మార్గాల కారణంగా పలస్తీనా అమాయక పౌరులు వేలాది మంది చనిపోవడం, అసంఖ్యాకులు ఇళ్ళు వాకిళ్ళు లేని నిరాశ్రయులుగా మిగలడం అనేది జరిగేది కాదు. పలస్తీనా భూభాగాలపై అన్యాయంగా దురాక్రమణలు జరిగేవి కావు. అక్రమంగా, అన్యాయంగా నివాసాల నిర్మాణం కొనసాగడం జరిగేది కాదు. యూదబస్తీల ఏర్పాటు ఉండేది కాదు. పలస్తీనాపై ఇస్రాయీల్ దుర్మార్గాల వార్తలు అనేకం మన ముందుకు వచ్చేవి కావు.

ఇస్రాయీల్ బైతుల్ ముఖద్దిస్‌పై యాభయ్యేళ్ల దురాక్రమణ ఉత్సవాలు సిల్వర్ జుబ్లీ చేసుకుంది. కాని పలస్తీనా ప్రజల ప్రకారం బైతుల్ ముఖద్దిస్ ఒక విపత్తుకు గురైన ప్రాంతంగా మారింది. సిల్వర్ జుబ్లీ వేడుకలకు ఏర్పాట్ల పేరుతో ముస్లిములకు పవిత్రమైన మస్జిదు, ముస్లిముల మొదటి కిబ్లా మస్జిదె అక్సాకు నష్టం కలిగించే పనులు అడ్డు అదుపు లేకుండా ఇస్రాయీల్ చేపడుతోంది. ఇంతకు ముందు ఇస్రాయీల్ పోలీసుల పటిష్టమైన సెక్యూరిటీ మధ్య 150 మంది అక్రమ యూద నివాసులు మస్జిదె అక్సాలో చొరబడి, మతాచారాల సాకుతో మస్జిదె అక్సా పవిత్రతను మంటగలిపే ప్రయత్నాలు చేశారు. వార్తాపత్రికల ప్రకారం, పోలీసు సెక్యూరిటీలో ఈ యూద అక్రమ నివాసులు మస్జిదె అక్సాలోని బాబుల్ ముగారిబా (మొరాకష్ ద్వారం) వైపు నుంచి ప్రవేశించారు. అనేక గంటలు మస్జిదులో మతాచారాల పేరుతో మస్జిదు పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించి చివరకు బాబుల్ సిల్సిలా (సిల్సిలా ద్వారం) నుంచి వెళ్ళిపోయారు. ఇది అంతటితో ముగియలేదు. ఆ రోజు సాయంత్రం మరికొందరు మస్జిదె అక్సాలో మళ్ళీ ప్రవేశించారు. ఇందులో యూద విద్యార్థులు, వారి మతపెద్దలు కూడా ఉన్నారు. ఒకవైపు ఇస్రాయీల్ ఈ యూదశక్తులకు మస్జిదె అక్సాలో స్వేచ్ఛగా ప్రవేశించే అవకాశాలు కల్పిస్తూ, మరోవైపు మస్జిదె అక్సాకు వచ్చే


పత్రిక కాదిది, ఆత్మవేదన
క్రియాత్మక చేతన

సహజీవన భావనల సావురాయి
గీటురాయి
వారపత్రిక

పలస్తీనా ఉపవాసులను అడ్డుకోడానికి నానా సాకులు వెదుకుతోంది. అనేక కుయుక్తులు, జిత్తులు పన్నుతోంది. మస్జిదె అక్సాలో ప్రవేశించి మస్జిదు పవిత్రతను మంటగలిపే పూర్తి స్వేచ్ఛ యూద గుంపులకు కల్పించడం, వారికి పోలీసు, సైనికదళాల భద్రత కల్పించడంపై జోర్డన్ ప్రభుత్వం తీవ్ర నిరసన తెలియజేసింది. ఇస్రాయీల్ విధానాన్ని తూర్పారబట్టింది.

కాని ఇస్రాయీల్ ప్రభుత్వం సిగ్గెగ్గులెరుగను అన్నట్లు మతోన్మాదంతో, దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. జెరుసలేం, బైతుల్ ముకద్దిస్ వివాదాస్పద సమస్యలుగా అంతర్జాతీయ సమాజం గుర్తించింది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ యూద లాబీల మద్దతు కోసం ఇస్రాయీల్‌కు పూర్తి మద్దతు అంటున్నాడు. అమెరికా మద్దతిస్తున్నది ఇస్రాయీల్‌కు, అరబ్బు భూభాగంలో తాము ఏర్పాటు చేసిన ఇస్రాయీల్ దేశానికి, ఇస్రాయీల్‌కు మద్దతిచ్చే అత్యంత ధనికులైన యూద కార్పోరేట్ సంస్థలకు మద్దతిస్తుంది. అంతేకాని సగటు యూదులకు మద్దతివ్వడం లేదు. ఇస్రాయీల్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం ద్వారా ఈ ప్రాంతంలో హింసా అల్లర్లు కొనసాగేలా వ్యవహరిస్తోంది. మస్జిదె అక్సాకు ఆనుకుని ఉన్న ఆవరణలో ఇస్రాయీల్ ప్రభుత్వం మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించడం ద్వారా కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఈ చర్య కేవలం పలస్తీనా ప్రజలే కాదు, మొత్తం అరబ్బులు, ముస్లిములందరూ రెచ్చిపోయే చర్య. మే 28న మస్జిదె అక్సా ఆవరణలో మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూద నివాసాలు మరిన్ని నిర్మించాలని నిర్ణయించడమే కాదు, మస్జిదె అక్సాను యూదుల ఆరాధనా ప్రాంతంగా మార్చడానికి భారీ బడ్జెటు కూడా కేటాయించారు.

ఈ మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలన్నీ ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు వ్యతిరేకంగా అక్రమ యూద నివాసాలు, యూద బస్తీలు పెంచుతు, విస్తరణలకు సంబంధించిన నిర్ణయాలే. వార్తలను బట్టి తెలుస్తున్నదేమంటే, బైతుల్ మక్దిస్ వద్ద ఉన్న ప్రాచీన భూగర్భ సొరంగాలు, మెట్లు వగైరాల నుంచి యూద బస్తీల వరకు దారులు వేయాలన్న ప్రణాళిక కూడా ఉందని తెలుస్తోంది. ఈ మంత్రివర్గ సమావేశాన్ని హమస్ తీవ్రంగా ఖండించింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇస్రాయీల్ పర్యటన తర్వాత ఈ మంత్రివర్గ సమావేశం జరిగిందన్నది గమనిస్తే, అమెరికా వత్తాసు ఇస్రాయీల్‌కు ఎలా లభిస్తుందో కూడా అర్థం చేసుకోవచ్చు. యూద అతివాద శక్తులు మస్జిదె అక్సాలో ఇస్రాయీల్ భద్రతా దళాల రక్షణలో ఇస్రాయీల్ జెండాతో ర్యాలీ నిర్వహించాయి. యూద బస్తీల నుంచి మస్జిదె అక్సాలోని బుర్రాక్ గోడ వరకు రైల్ కార్ నిర్మించడానికి కూడా ఇస్రాయీల్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ కార్యక్రమాలన్నీ ముస్లిములను రెచ్చగొట్టే కార్యక్రమాలే. ఈ రైల్ కార్ నిర్మాణం పూర్తి చేస్తే ప్రతి వారం లక్షా 30 వేల మంది యూదులు మస్జిదె అక్సా రావడం పోవడం జరుగుతుంటుంది.

ఇస్రాయీల్ తీసుకుంటున్న ఈ చర్యలన్నింటిపై అంతర్జాతీయ సమాజం అభ్యంతరాలు వెలిబుచ్చింది. అసలు 1967 దురాక్రమణలనే ప్రపంచదేశాలు నిరసిస్తున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ స్పష్టంగా ఇస్రాయీల్ దురాక్రమణలు చెల్లవని, అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధమని ప్రకటించింది. అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం బైతుల్ మక్దిస్‌లో ఇస్రాయీల్ సిల్వర్‌జూబ్లీ నిర్వహించడానికి వీల్లేదు. అలా చేయడం మానవ హక్కులను కాదనడమే అని కూడా అంతర్జాతీయ సంస్థలు ప్రకటించాయి. ఎవరేం చెప్పినా ఇస్రాయీల్ మానవ హక్కులను కాలరాయడం, సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నిర్వహణ కొనసాగడం, అటు ట్రంప్ ఇవన్నీ తమాషా చూడడం జరిగాయి.

ఈ సంఘటనలను మరిచిపోయి ఇప్పుడు హమాస్ దాడి తర్వాతనే గాజాపై దాడులు చేశామని, ఇదంతా ప్రారంభించింది హమాస్ అని ఇస్రాయీల్ చెబుతున్న నీతులకు అమెరికా కూడా వత్తాసు పలుకుతోంది. ఇటీవల హమాస్ బంధించిన ఒక యూద కుటుంబాన్ని విడుదల చేసింది. ఆ యూద కుటుంబంలోని ఒక అమ్మాయి హమాస్ తమను చాలా బాగా చూసుకుందని, మహిళలు, యువతులను చాలా గౌరవంగా చూసేవారని చెప్పడం, ఆ తర్వాత ఆమెను ఇంటర్నెట్‌లో ట్రోల్ చేయడం వంటి సంఘటనలు జరిగాయి.

ఇస్రాయీల్ మూర్ఖత్వం, అమానుష వ్యవహారశైలి ఇప్పుడు కొత్త సమీకరణాలకు కారణమవుతోంది. ప్రపంచంలో ఇస్రాయీల్ ఏకాకి కావడంతో పాటు అమెరికా వైఖరిపై కూడా నిరసనలు పెరుగుతున్నాయి. మరోవైపు సౌదీతో సహా అనేక దేశాలు అమెరికాకు దూరం అవుతున్నాయి. ఏది ఏమైనా దశాబ్దాలు దురాక్రమణ నుంచి పాలస్తీనా ప్రజలు ఎప్పుడు బయటపడతారా అని ప్రపంచం కూడా ఎదురు చూస్తోంది.

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**